www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 1 మే 2025

5

తిరుపతి





నేడు మేడే ప్రతిజ్ఞా దినం

గురువారం వాడవాడలా మేడే పతాకావిష్కరణలు జరపనున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిబిఎస్ మణ్యం, కందారపు మురళి వెల్లడించారు. ఈ సందర్భంగా మేడే ప్రతిజ్ఞా పత్రాన్ని చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించాలని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.

'16 పేజీలతో కూడిన 'మేడే' ప్రత్యేక సంచికను 'ప్రజాశక్తి' ప్రచురించింది.

'లెక్క'లేనన్ని,,,అక్రమ కట్టడాలు,,!

77 భవంతుల్లో 8కే తుడా అనుమతి


నిబంధనలు మీరి నిర్మించిన అపార్ట్మెంట్ భవనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఏదైనా ఘటన జరిగినపుడే అధికార యంత్రాంగం హడావిడి అంతా.. ఆ తరువాత షరా'మామూలే'.. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ పరిధిలో 2020 నుండి 2025 వరకు దాదాపుగా 77 భవంతుల నిర్మాణం జరిగినట్లు రికార్డుల్లో పేర్కొన్నారు. ఇందులో జి ప్లస్ 3, జి ప్లస్ 4, జి ప్లస్ 5 భవంతులు ఉన్నాయి. తుడా నుండి జి ప్లస్ 3 అనుమతులు పొందింది కేవలం 8 మాత్రమే. మిగిలిన వాటికి అసలు అనుమతులు ఉన్నాయో లేవో అనేది తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ వెల్లడించాల్సి ఉంది. వాస్తవంగా పంచాయతీ పరిధిలో తుడా అప్రూవల్ జరిగితే తుడా కార్యాలయం నుండి అప్రూవల్ జరిగిన ఫ్లాటుకు సంబంధించిన ఫైల్ పంచాయతీ కార్యదర్శికి పంపాల్సి ఉంటుంది. అలానే పంచాయతీ పరిధిలో పంచాయతీ అప్రూవల్ పొందిన ప్లాటుకు సంబంధించి తుడాకు కట్టిన నగదు రుసుములతో సంబంధించిన ఫైల్ పంచాయతీ నుండి తుడాకు పంచాయతీ సిబ్బంది చేరుస్తుంటారు. అయితే ఏడాదికాలంగా ఇటువంటి ప్రక్రియ జరిగినట్లుగా కనిపించడం లేదు. ఏదేని అనుమతి లేని నిర్మాణాలు జరుగుతూ ఉంటే ప్రభుత్వ విభాగాలు సమన్వయ పరుచుకుని అనుమతి లేని భవన నిర్మాణాలను అడ్డుకోవడం, అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించడం చేయాల్సి ఉంది. అయితే ఇలాంటి ప్రక్రియ ఎక్కడా జరిగినట్లుగా లేదనే చెప్పాలి.

నిన్నటి ఘటనలో అసలు యజమాని ఆందాలయ్య కాదా..?

మంగళవారం జరిగిన భవన నిర్మాణ కార్మికుల దుర్ఘటనలో వాస్తవంగా స్థల యజమాని స్రవంతి అనే మహిళ. భూ రికార్డుల ప్రకారం కేసు నమోదు చేయాలని ఉన్నా, రాజకీయ ఒత్తిల్లో మరే ఇతర కారణాలో తెలియదు గాని పోలీసులు, అధికారులు, మీడియాను సైతం తానే యజమానిగా నమ్మించిన అండాలయపై కేసు నమోదు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు భవన యజమానిపై కేసు నమోదు చేయాలని మంగళవారం ఓ ప్రకటనలో సూచించడం జరిగింది. అయితే భవన యజమాని స్రవంతి అని రికార్డు పూర్వకంగా ఉంది. ఈమెపై కాకుండా భవన యజమాని అని అందరినీ నమ్మించి మోసపూరితంగా వ్యవహరించిన కడివేటి ఆండాలయ్యపై కేసు నమోదు చేసి కార్మికుల దుర్మరణానికి కారణమైన వారిని విడిచి పెట్టేందుకు తెర వెనుక ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది.

ఏదైనా సంఘటన జరిగితేనే స్పందిస్తారా....?

ఎంతో కాలంగా అనుమతులు లేకుండానే ఎన్నో భవంతులు నిర్మాణం అవుతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్నా అధికారుల జేబులు నిండటం వల్లనే అధికార యంత్రాంగంలో చలనం లేదన్న విమర్శలు లేకపోలేదు. రాజకీయ సిఫార్సులతో నిర్మాణ పనులు అలా అలా జరిగిపోతూనే ఉన్నాయి. మంగళవారం మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ లో జరిగిన దుర్ఘటనలు జరిగితేనే స్పందిస్తారా అని ప్రజలు విమర్శిస్తున్న పరిస్థితి. ఈ సంఘటనతో అయినా జిల్లా యంత్రాంగం స్పందించి ఎక్కడెక్కడ అనుమతి లేని భవంతుల నిర్మాణం జరుగుతోందో గుర్తించి కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మార్చురీ వద్ద కార్మిక సంఘాల ఆందోళన....

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళవారం భవనంపై నుండి పడి మరణించిన బి. శ్రీనివాసులు, తన్నీరు వసంత్, కె. శ్రీనివాసులు మతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం వారి స్వగ్రామాలకు పంపడానికి సిద్ధం చేశారు. కార్మికుల అకాల మరణానికి ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా గుట్టుచప్పుడు కాకుండా మతదేహాలను తరలింపుపై సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరైతే భవన యజమానిగా చెప్పుకుంటున్నారో కడివేటి అండాలయ్యకు వరసకు బావమరిది అయిన బి. శ్రీనివాసులుకు మాత్రం తాము చూసుకుంటామని అతని మతదేహాన్ని తీసుకొని వెళ్ళిపోతుండగా కార్మిక సంఘాల నాయకులు అడ్డుకొని, కార్మిక కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ అక్కడే బైఠాయించారు. కె. శ్రీనివాసులు, తన్నీరు వసంత్‌లకు రూ.6.5 లక్షల రూపాయలు ఒక్కొక్కరికి ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారు. దీంతో వివాదం సద్దుమణిగి మతదేహాలను ఖననం కోసం వారి స్వగ్రామాలకు తరలించారు.

తిరుమలనగర్ గ్రామపంచాయతీ ఇన్చార్జ్ సెక్రటరీగా మురళి

తిరుమల నగర్ గ్రామపంచాయతీ ఇన్చార్జి సెక్రటరీగా న్యూ మంగళం పంచాయతీ కార్యదర్శి మురళిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న స్వాతిశ్రీని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు రిలీవ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల మతికి బాధ్యుల్ని చేస్తూ జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి స్వాతిశ్రీ ని సస్పెండ్ చేయడం, ఈవోపీఆర్ డి మాధురికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం విదితమే.




భవన నిర్మాణదారికి కార్మిక శాఖ నోటీసులు

మంగళవారం మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ ప్లాట్ నెంబర్ 63లో నిర్మాణంలో ఉన్న భవనం పైనుండి పడి ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు మతి చెందడంతో భవన నిర్మాణదారికి కార్మిక శాఖ కమిషనర్ బుధవారం నోటీసులు జారీ చేశారు. కార్మిక చట్టం ప్రకారం కార్మికుల మతికి నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు.

'మేడే' రోజైనా ఎస్వీయూలో జీతాలు అందేనా..?

ప్రజాశక్తి - క్యాంపస్



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బోధన, బోధనేతర సిబ్బంది, టైం స్కేల్, ఇతర ఒప్పంద ఉద్యోగులు జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా బోధనేతర సంఘం నేతలు మాట్లాడుతూ ఉద్యోగులు అరకొర జీతంతో ఇంటి బాడిగులు, నిత్యవసర వస్తువులు కొనుక్కోవడంతో పాటు కొన్ని వస్తువులకు సంబంధించి, ఇంటి వస్తువుల ఈఎంఐలు కట్టవలసి వస్తుందని అన్నారు. రెండు నెలలుగా డబ్బు చెల్లించకపోవడంతో ఈఎంఐలు లాప్స్ అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీతం ఎంత వచ్చినా ఉద్యోగులు కొన్ని కమిట్మెంట్స్ ఈఎంఐలు, ఎల్ఐసి పాలసీలు తదితరాలకు సంబంధించి చెల్లింపులు ప్రతినెలా చేస్తుండడం ద్వారా వారి యొక్క ఆదాయంలో 80శాతం ఇలాంటి ఖర్చులకు సరిపోతుందని అన్నారు. దీన్ని దష్టిలో ఉంచుకొని వర్సిటీ ఉన్నతాధికారులు రాష్ట్రస్థాయి సచివాలయంలోని అధికారులతో సంప్రదించి సత్వరమే వేతన జీవుల జీతాలు అందేలా కషి చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పటికే వర్సిటీ రిజిస్ట్రార్‌తో చర్చించినట్లు తెలిపారు. మేడే సందర్భంగా శ్రామికుల బతుకు జీవుల వేతన వేతనాలు అందేలా చూడాలని ఎస్వీయూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వరా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. మే డే సందర్భంగా ప్రభుత్వం శ్రమజీవులకు జీతాలు వేసి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆశిద్దాం.

'నీట్' పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

జిల్లాలో మే 4న ఆదివారం నీట్ యూజీ- 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నీట్ యూజీ-2025 పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ నీట్ సిటీ కోఆర్డినేటర్ హేమంత్ పాండ్య, జిల్లా అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారిలతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం పది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నీట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో గూడూరు నందు ఒక పరీక్ష కేంద్రం, తిరుపతి జిల్లా కేంద్రంలో తొమ్మిది పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 4,489 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను సూపరింటెండెంట్లు, పోలీసు సహకారంతో తీసుకురావాలని సూచించారు. పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు హాజరగు అభ్యర్దులు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేవని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులను ఉదయము, సాయంత్రం సమయాల్లో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందితో పాటు, 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద జనం గుమి కూడకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష జరుగు కేంద్ర సమీపంలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఎస్వీయూ డిగ్రీ అకడమిక్ షెడ్యూల్లో మార్పులు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం డిగ్రీ అకడమిక్ క్యాలెండర్‌ను ఏప్రిల్ 30వ తేదీకి ముగిసి జూన్ మధ్యలో ఓపెన్ చేస్తారని అకడమిక్ షెడ్యూల్ నిర్ణయించారు. అయితే సడన్గా ఈరోజు వర్సిటీ ఉన్నతాధికారులు అకడమిక్ క్యాలెండర్లో మార్పులు తీసుకొస్తూ మే 10 వరకు పని దినాలుగా ప్రకటించడంతో డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై బుధవారం వర్సిటీ రిజిస్ట్రర్, ఇన్చార్జి ఉపకులపతి తో మాట్లాడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే మార్చితో ప్రారంభమైన ఎండలు, వేడి, ఉక్క పోతతో విద్యార్థులు పరీక్షల్లోనే అస్వస్థతకు గురై అనారోగ్యం పాలవుతున్నారు. ముందుగా సెలవులు ప్రకటించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

విద్యా విధానాల అమల్లో అధ్యాపకులదే కీలకపాత్ర

ప్రజాశక్తి - క్యాంపస్

విద్యా విధానాల అమల్లో అధ్యాపకులదే కీలకపాత్ర అని ఏబీఆర్ఎస్ఎమ్ కార్యదర్శి గుంత లక్ష్మణ్ అన్నారు. ఏబీఆర్ఎస్ఎమ్ తిరుపతి శాఖ ప్రతినిధుల సభ బుధవారం తిరుపతిలోని జాతీయ సంస్కత విశ్వవిద్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏబిఆర్ఎస్ఎం జాతీయ కార్యదర్శి గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న నూతన జాతీయ విద్యా విధానం అమలులో ఉపాధ్యాయులు, అధ్యాపకులు కీలక పాత్ర వహించవలసి ఉంటుందన్నారు. భారతదేశ విద్యా రంగంలో సవాళ్లు, మార్పులు అనే అంశముపై జూలై 26, 27 తేదీల్లో చెన్నైలో అంతర్జాతీయ సదస్సు ఏబిఆర్ఎస్ఎం నిర్వహిస్తుందని తెలిపారు. ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ బుల్లిదాస్, డాక్టర్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

నూతన కోర్సులు ప్రవేశపెట్టాలి ఇన్‌ఛార్జి వీసీ

ప్రజాశక్తి - క్యాంపస్ దేశంలో యుజి, పీజీ స్థాయిలలో విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ భద్రత అవకాశాలు కలిగినటువంటి భవిష్యత్తు కలిగిన నూతన రంగాలకు సంబంధించిన కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలను అందిపుచ్చుకుంటారని న్యూ ఢిల్లీలో ఎస్వీయూ ఇంచార్జీ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సి. హెచ్. అప్పారావు న్యూ ఢిల్లీలో ప్రారంభమైన పిఎమ్ – ఉష జాతీయ కార్యశాలలో పాల్గొన్నారు. "ఉద్యోగ భవిష్యత్తు, నూతన రంగాల్లో కోర్సులు" అనే అంశంపై ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ రెండు రోజులు ఏప్రిల్ 30, మే 1 నిర్వహిస్తోంది. కొత్త టెక్నాలజీ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ వంటి రంగాలలో కొత్త కోర్సులు తీసుకురావాలని, విద్యార్థులకు భవిష్యత్తు ఉద్యోగ అవసరాలకు తగ్గట్లు నైపుణ్యాలు అందించవలసిన దిశగా పనులు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రూసా కో ఆర్డినేటర్ ఆచార్య రమశ్రీ, రూసా సిఇఓ వంశీ రాయల్ పాల్గొన్నారు.

'నగల' కోసమే హత్య...

శాంతమ్మ హత్య కేసులో ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ



శాంతమ్మ హత్య కేసులో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు. స్థానిక అలిపిరి పోలీస్ స్టేషన్లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జీవకోనలోని రాఘవేంద్ర నగరంలో సిరివెళ్ల శాంతమ్మ (64) హత్య జరిగిన విషయం విదితమే. మొదట్లో అనుమానాస్పద కేసుగా నమోదు చేశారన్నారు. తన ఇంట్లో అద్దెకుంటున్న వ్యక్తులే సంపద కోసం హత్య చేశారని వెల్లడించారు. 13 లక్షల విలువగల 129 గ్రాముల బంగారం,. వెండినగలు, 35 వేలనగదు స్వాధీనం చేసుకున్నారు. బిజిలి జగదీష్., ఉయ్యాల హర్షిత, బండి పవన్ కుమార్,. జమ్మలమడుగు శశిరేఖ., గూడూరు మురళి శాంతమ్మ ఇంటిలోని రెండో అంతస్తులో నివాసం ఉండేవారు. 4వఅంతస్తులో నివాసముంటున్న బిల్డింగ్ యజమాని శాంతమ్మతో చనువుగా ఉంటూ హత్య చేసేందుకు ప్రణాళిక వేశారు. పథకం ప్రకారమే హత్య చేసి ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించారు. ఇంటిలో ఉన్న బంగారునగలు డబ్బు కాజేసి నిందితులు పారిపోయారన్నారు. బిజిలి జగదీష్ పై ఇప్పటికే కిడ్నాప్, హత్యా నేరాల కేసులు ఉన్నాయి. ఉయ్యాల హర్షిత తండ్రి పై 17 ఎర్రచందనం కేసులు ఉన్నాయని వెల్లడించారు. తిమ్మినాయుడుపాలెం బస్ స్టాప్ వద్ద తచ్చాడుతుండగా నిందితుల్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితులను రిమాండ్కు తరలించామని, సహకరించిన పోలీసు అధికారులను, సిబ్బంది అభినందించారు. ఈ సమావేశంలో అలిపిరి సీఐ రామ్ కిషోర్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్స్ హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్స్ హై స్కూల్ (న్యూ జనరల్ క్యాంపస్) 48వ వార్షికోత్సవం "రాగ్ రంగ్ -2025" పేరుతో తిరుపతి మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ చైర్మన్ కె ఎస్ వాసు మాట్లాడుతూ స్కూల్ డే అనే పదాన్నే పూర్తిగా మర్చిపోయి కేవలం ఎడ్యుకేషన్ .. ఎడ్యుకేషన్ అనే పంథాలో కాకుండ కేవలం ఎడ్యుకేషన్ మాత్రమే వుంటే సరిపోదు, పిల్లలలో దాగివున్న సజనాత్మకతను వెలికి తీయడం, వారిలోని సామర్ధ్యమును వారే గుర్తించగలిగేలా, దాదాపు 1500 మంది విద్యార్థులలో వున్న ప్రతిభా పాటవాలను 20 కల్చరల్ ఐటమ్స్ లో చూపించడమే రాగ్ రంగ్-2025 ప్రత్యేకత అన్నారు. నర్సరీ, ఎల్.కే.జి, యు.కే.జి. చిన్నారుల కోసమే ప్రత్యేకంగా కాన్వకేషన్ డేని నిర్వహించడం శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్స్ హైస్కూల్ వారికే సాధ్యమన్నారు. 20 కల్చరల్ ఐటమ్స్ లో ప్రతి ఐటమ్ కు థీమ్ సంబంధించినదే, దానిలో దేశభక్తి, దైవభక్తి, గురుభక్తి, తల్లితండ్రులపై భక్తి, సత్ ప్రవర్తనలపైన నత్య రూపకంలో, నాటక రూపంలో ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. వెల్కమ్ అడ్రస్ నుండి జాతీయగీతం వరకు పూర్తిగా విద్యార్థులే, (టీచర్స్ పర్యవేక్షణలో) ఎంతో ఉత్సాహంగా జరిపించడం చూపరులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్.యం. పి. సప్నాలత , ప్రైమరి ఇన్ చార్జ్ బి. కవితశ్రీ, కిండర్ గార్డెన్ ఇన్ చార్జ్ సి.భువనేశ్వరి పాల్గొన్నారు.



నేడు సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

ఏప్రిల్ నెలకు సంబంధించిన 2,61,230 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సూమారు 111.84 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు మే ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు మే 1 వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పింఛను దారులకు ముందుగా నమస్కారం పెట్టి గౌరవంగా చిరునవ్వు తో పింఛను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఏ కారణం చేతనైనా పింఛను తీసుకోని లబ్ధిదారులకు వారి యొక్క చరవాణి కి సందేశం పంపాలన్నారు.వీరికి రెండో తేదీ మధ్యాహ్నం 2-5 గంటల మధ్య పంపిణీ చేయాలన్నారు.



ప్రకాశం మున్సిపల్ పార్క్‌లో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ప్రకాశం మున్సిపల్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ తరపున వాకర్స్ సభ్యులకు వేసవితాపం దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ, అంబలి వితరణ కార్యక్రమాలు నెలరోజుల నుంచి దాతల సహాయంతో వాకర్స్ అసోసియేషన్ నాయకులు వితరణ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మజ్జిగ పంపిణి వితరణ నెలరోజులు పూర్తిచేసుకుని ఈరోజు ముగింపు చేస్తున్న సందర్భంగా అతిథిగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కష్ణప్రసాద్ విచ్చేసారు.

'కులగణన' నిర్ణయంపై హర్షం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని ప్రకటించడం పట్ల బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎప్పటినుంచో జనగణన, కులగణన చేయాలని బీసీలు అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో కులగణన 1931లో మాత్రమే జరిగింది. 94 సంవత్సరాల తరువాత దేశంలో మళ్లీ కులగణన చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.

మంచు మోహన్ బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులపై అన్యాయమైన ఆర్థిక వసూళ్ళు, మెస్ బిల్లుల పేరుతో దోపిడీ, హాల్ టికెట్లను నిలిపివేత వంటి ఘటనలపై భారత విద్యార్థి ఫెడరేషన్ తిరుపతి జిల్లా కమిటీ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. యూనివర్సిటీ యాజమాన్యం గత కొన్ని సంవత్సరాలుగా డే స్కాలర్స్ విద్యార్థుల నుంచి నెలకు రూ.20వేల వరకు మెస్ బిల్లులు వసూలు చేస్తోంది. విద్యార్థులు మెస్ ఉపయోగించకపోయినా ఈ బిల్లులను తప్పనిసరిగా చెల్లించాలని ఒత్తిడి తీసుకువస్తుంది. ఈ దోపిడీ తారాస్థాయికి చేరి, మే 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే నాలుగో సెమిస్టర్ పరీక్షల కోసం హాల్ టికెట్లు ఇవ్వకుండా, పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులు, ఫైన్లు పూర్తిగా చెల్లించిన తర్వాత మాత్రమే జారీ చేస్తామని యాజమాన్యం బెదిరిస్తోంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు అక్బర్, జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఈ విధమైన ఆర్థిక దాడులు అన్యాయమని, ఇది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే చర్యని, యూనివర్సిటీ మేనేజింగ్ ట్రస్టీ, చైర్మన్ మంచు మోహన్ బాబు, ట్రస్టీ మంచు విష్ణు పై క్రిమినల్ కేసు నమోదు చేసి, బాధిత విద్యార్థులకు హాల్ టికెట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎపిఎస్సిహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తికి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కి ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే, మోహన్ బాబు యూనివర్సిటీని ముట్టడించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

ప్రత్యేక హోదాకై సిఎం చొరవ చూపాలి : సిపిఐ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించేలా సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చొరవ చూపాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.నారాయణ మాట్లాడుతూ మోడీ పర్యటన కోసం రాష్ట్రంలో ఉన్న టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు ,మంత్రులు విజయవాడ చుట్టూ చకోరీ పక్షుల్లా నిరీక్షిస్తున్నారని అన్నారు...మోడీ శంకుస్థాపన చేసి పది ఏళ్ళు గడిచి అమరావతి స్మశానంలా మారిందని తెలిపారు...మోడీ దగ్గర చంద్రబాబు కన్నా పవన్ కళ్యాణ్ కు ప్రాధాన్యత ఎక్కువ గా ఉందని పేర్కొన్నారు.. మోడీ అమరావతి కోసం ఆనాడు ఢిల్లీ నుండి నీరు, మట్టి తెచ్చి చంద్రబాబు మొహంపై కొట్టారన్నారు...కొత్త గా ఏర్పడ్డ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు...ప్రత్యేక హోదా ఇస్తే మోడీని బిక్షం అడగాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు.ప్రత్యేక హోదా విషయంలో మోడీ ని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

అర్హులందరికీ నష్టపరిహారం చెల్లించాలి

క్రిస్ సిటీ సెజ్‌లో అర్హులందరికీ నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు అన్నారు. చిల్లకూరు మండలంలోని క్రిస్‌సిటీ సెజ్‌లో భూములకు 2016, 2017 సంవత్సరంలో ప్రభుత్వం సర్వే చేసిందన్నారు. 267 ఎకరాలు సాగుబడిలో ఉన్న రైతులకు ఎలాంటి పత్రాలు లేవనే సాకుతో అధికారులు నష్టపరిహారం చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం చేతికి వచ్చిన పంటలను అధికారులు ధ్వంసం చేయడం ఎంతవరకూ న్యాయమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మురళీ , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , చిన్నం పెంచలయ్య పాల్గొన్నారు.

ఘనంగా జిల్లా ప్రజా రవాణా అధికారి ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ



జిల్లా ప్రజా రవాణా అధికారి నరసింహులు ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక డిపిఆర్ఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని పలు డిపోల మేనేజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992లో ఏపీఎస్ఆర్టీసీలో ట్రైనీ ఆఫీసర్గా చేరిన నర్సింహులు డిపో మేనేజర్ గా, డివిజనల్ మేనేజర్ గా, వర్క్ మేనేజర్ గా, డిప్యూటీ సిటిఎంగా, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వహించి, తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారిగా విధులు నిర్వహిస్తూ బుధవారం ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయమన్నారు. 33 సంవత్సరాలు సంస్థ అభివద్ధికి వివిధ హోదాల్లో ఆయన చేసిన కషిని కొనియాడారు. అనంతరం గజమాలతో ఆయన సత్కరించారు. పర్సనల్ ఆఫీసర్ షహజాద్, అకౌంట్ ఆఫీసర్ చంద్రమణి, డిప్యూటీ సిటిఎం విశ్వనాథ్, తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసం, లక్ష్య సాధన ఎంతో ఉపయోగం

డీఈవో కెవిఎన్‌కుమార్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆత్మవిశ్వాసం, లక్ష్య సాధన పిల్లలకు ఎంతో ఉపయోగకరమని తిరుపతి డీఈవో కెవి ఎన్ కుమార్ పేర్కొన్నారు. పుత్తూరు త్రినేత్ర పిరమిడ్‌లో నేటి నుండి పిల్లలకు 11రోజులు నిర్వహించ నున్న ఉచిత సమ్మర్ స్పెషల్ క్యాంపులో పిల్లకు ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటి, ఇండియా ఆధ్వర్యంలో ప్రచురితమైన 'శ్వాస విజ్ఞాన జ్యోతి' విద్యార్థి జీవన క్రాంతి బుక్‌ను డీఈవో కెవిఎన్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటే విధంగా బుక్‌లో అంశాలు జ్ఞాపకశక్తి, సృజనాత్మకత, ఆత్మ విశ్వాసం, లక్ష్యసాధన అంశాలు పిల్లలకు చాలా ఉపయోగపడుతుందన్నారు. పిల్లలకు ఇంతటి అద్భుతమైన కార్యక్రమం ఏర్పాటు చేసిన పుత్తూరు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ డివి ప్రసన్న, ధ్యాన విద్యా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ నాగరాజు, ఎల్లయ్య పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయండి: సిపిఎం

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మే డేను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నలుగురు రమణయ్య కోరారు. బుధవారం బుచ్చినాయుడుకండ్రిగలోని వైసెకాలనీలో మేడే కార్యక్రమాన్ని జయప్రదంపై సమావేశం నిర్వహించారు. ప్రజలందరూ పాల్గొని మేడేను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

ఉగ్ర దాడి హేయం: టిడిపి


ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కాశ్మీర్ ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. దాడి అత్యంత హేయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు , బిల్లు చెంచు రామయ్య , రహీం పాల్గొన్నారు.

ఇస్కాఫ్ జిల్లా అధ్యక్షులుగా డి రామచంద్రయ్య

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఇస్కాఫ్ జిల్లా అధ్యక్షులుగా రామచంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాంధీ రోడ్డు లోని ఆ సంస్థ కార్యాలయంలో బుధవారం తిరుపతి జిల్లా ఇస్కాఫ్ సమావేశం డి రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇస్కాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగశ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా డి రామచంద్రయ్య ఉపాధ్యక్షులుగా గిరిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా .కర్లపూడి గోవిందస్వామి, సహాయ కార్యదర్శి గా చిన్నంకాళయ్య బుసగాని లక్ష్మయ్య కోశాధికారిగా అల్లాబక్షు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నలుగురిని ఎన్నుకున్నారు.

పశువుల తొట్ల నిర్మాణం వేగవంతం: సర్పంచ్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు గ్రామీణ మండలం తడుకు గ్రామ పంచాయతీలో పశువుల తొట్ల నిర్మాణం వేగవంతం చేయనున్నట్లు తడుకు గ్రామ సర్పంచ్ పాశం వెంకటేష్ బొబ్బిలి యాదవ్ పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా అన్ని విధాలుగా ప్రజలకి అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న గ్రామస్తులు, అధికారులు ప్రజా ప్రతినిధులు సర్పంచ్‌ను అభినందించారు.



ఎంఈవోను సన్మానిస్తున్న దృశ్యం

ఎంఈఓకి ఘన సన్మానం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల విద్యాశాఖాధికారి -1 శెట్టిపల్లి మునిశేఖర్ గారికి ఉద్యోగ విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు సన్మానించి గౌతమబుద్ధుడు ప్రతిమను కానుకగా అందించి వీడ్కోలు నిర్వహించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ రిసెప్షన్ తర్వాత దగ్గరిబంధువులు మాత్రమే ఉండి పెళ్లి జరిపిస్తున్నట్లు వేసవి సెలవులైనా అభిమానంతో ఉద్యోగ విరమణ రోజు సన్మానించి వీడ్కోలు పలకడం చాలా ఆనందంగా ఉందన్నారు. మండల ఉపాధ్యాయులందరి అభిమానం పొందిన యంఇఓ అనితర సాధ్యులు అని బీటీపే రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వి.శేషయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీటిపి నాయకులు రామయ్య, కిరణ్, వినయ్, హుసేన్ బాబు, శ్రీనివాసరావు, తిరుమలేశ్, సతీష్, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

షర్మిల నిర్బంధం అన్యాయం: కాంగ్రెస్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డిని గృహ నిర్బంధం చేయడం పోలీసుల నీచమైన చర్యని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అమరావతిలో ఏం జరుగుతుందో ప్రజలకు తెలిపేందుకు షర్మిలమ్మ ఉద్దండరాయుని పాలెం బయలుదేరారనీ, ఆ విషయం తెలుసుకున్న పోలీసులు ఆమె అడ్డుకోవడం శోచనీయమంటూ మండిపడ్డారు. ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు.



వైసీపీకి కట్టా సుధాకర్ రెడ్డి రాజీనామా

ప్రజాశక్తి -నాయుడుపేట రూరల్: వైసిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి నాయుడుపేట జెడ్పిటిసి కట్టా జ్యోతి రెడ్డిలు బుధవారం వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ రాజీనామా పత్రాలను వైసీపీ కేంద్ర కార్యాలయానికి మెయిల్ ద్వారా పంపినట్లు తెలిపారు. వైసీపీ నాయకులు కట్టా కోటారెడ్డి,మేనకూరు సర్పంచ్ సిహెచ్ సురేష్,నాయుడుపేట మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య, అతివరం ఎంపీటీసీ శేఖర్ లు వైసిపి కి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన కట్టా వారు రాజశేఖర్ రెడ్డి హయాంలో తనదైన శైలిలో రాజకీయంగాను మరి ఇతర రంగాలలో ఊహించని రీతిలో పురోభివృద్ధి వైపు పయనిస్తూ పార్టీకి తామున్నామని నమ్మించారని, అది పార్టీ మీద అభిమానంతో కాకుండా తన స్వలాభం కోసం అంటూ ఒకవైపు వైసిపి కార్యకర్తలలో పెద్ద చర్చ జరుగుతుంటే, మరోవైపు తెలుగు తమ్ముళ్ల కార్యకర్తలు కష్టపడి పని చేసిన వారి కంటే కంపెనీల పై పట్టు సాధించే వారికే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయని దీనివల్ల కష్టపడి పనిచేసిన కార్యకర్తలు నష్టపోతూ స్థానిక నాయకులను ఎదిరించలేక ఎదురుగా తన భావాలు వ్యక్తం చేయలేక గుసగుసలాడుతూ వాపోతున్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు: డ్వామా పీడీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : విధులలో నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా చర్యలు తప్పవని తిరుపతి జిల్లా డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గూడూరు క్లస్టర్ పరిధిలోని 7 మండలాలకు చెందిన ఉపాధి సిబ్బందితో బుధవారం పీడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పంచాయతీల వారీగా నిర్దేశిత లక్ష్యాన్ని పనులను అడిగి తెలుసు కున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఫీల్డు సిబ్బంది సక్రమంగా పని చేయడం లేదని వాపై చర్యలు తప్పవన్నారు. ఉపాధిలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వహించి , గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమా వేశంలో ఏపీడీ వరప్రసాద్, గూడూరు ఏపీఓ పెంచలయ్య ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్

అటవీ పచ్చ దనాన్ని సంరక్షించుకుందాం: డీఎఫ్‌వో

ప్రజాశక్తి -రామచంద్రాపురం: అడవులలో ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించాలని చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారిణి భరణి అన్నారు. మండలంలోని కొత్త కండ్రిగ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతాన్ని పచ్చదనంగా మార్చేందుకు ప్రాణ యోగ ఆశ్రమం అటవీ ఆధునీకరణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిత్తూరు అటవీ శాఖ అధికారిణి భరణి, తిరుపతి బయో ట్రీమ్ సీఈవో నరేంద్రన్‌లకు ప్రాణ యోగ ఆశ్రమ వ్యవస్థాపకులు సి. కైలాస్ కుమార్తె కృపారాణి, సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవుల సంరక్షణతోనే మానవ మనుగడ, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చున్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె పిలుపు నిచ్చారు. ఆశ్రమం పక్కనున్న అటవీ భూమిలో ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు 250 మర్రి, వేప, రావి చెట్లను నాటి సంరక్షించడం అభినందనీయమని ఆమె తెలిపారు. తిరుపతి బయోట్రీమ్ సీఈఓ నరేంద్రన్ మాట్లాడుతూ అటవీ భూముల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రాణ యోగ ఆశ్రమం వ్యవస్థాపకులు కైలాష్, కృపారాణిలు పెద్ద మొక్కలు నాటించి సంరక్షించడం హర్షణీయమన్నారు. మొక్కల పెంపకానికి ముందు కొచ్చినందుకు ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులను అటవీ శాఖ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, డిఆర్ఓ కారన్ సింగ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుమార్, సిబ్బంది పద్మనాభం, ప్రాణ యోగ ఆశ్రమ ప్రతినిధులు మురళి, శివ యాదవ్, లక్ష్మయ్య, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశ పరీక్షలు



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి- సత్యవేడు: సత్యవేడు ఏపీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కేంద్రాల్లో పరీక్ష కోఆర్డినేటర్ జి ఉషాదేవి, చీఫ్ సూపరింటెండెంటు కె ప్రసూన, ఏ రిజ్వాన ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు నడుమ పాలిసెట్ ప్రవేశ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 300 మంది విద్యార్థులకు 240 మంది పరీక్షలు రాశారు. 240 మంది విద్యార్థులలో 174 మంది బాలురు, 66 మంది బాలికలు పరీక్షలలో పాల్గొన్నట్లు పరీక్ష కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఉషాదేవి తెలిపారు. ఈ పరీక్షలను అబ్జర్వర్ జె కృష్ణమూర్తి, స్క్వాడ్ టి లక్ష్మీపతి పర్యవేక్షించారు. గతంలో ఈ పాలీసెట్ ప్రవేశ పరీక్షల తిరుపతి, చిత్తూరు, పుత్తూరులో నిర్వహించగా విద్యార్థుల సౌకర్యార్థం మొట్టమొదట సత్యవేడులో ప్రారంభించి ఇకనుంచి కొనసాగ నుండటం పట్ల విద్యార్థులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

గూడూరు టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష జరిగింది. గూడూరు పట్టణంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని ఎస్.కె.ఆర్ , ప్రభుత్వ పాలిటెక్నిక్,డి. ఆర్. డబ్ల్యూ కలశాల తో పాటు జడ్పీ బాలుర పాఠశాల , జడ్పీ బాలికల పాఠశాల కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. ఐదు కేంద్రాల్లో 1221 మంది విద్యార్థులకు గాను 1037 మంది విద్యార్థులు హాజరైనారు.అందులో బాలురు -652, బాలికలు 385మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవికృష్ణ తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక కార్వేటినగరం కూడలిలో 1990-91 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం చలి వేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ వేసవిని దృష్టిలో వుంచుకుని మినరల్ వాటర్‌తో కూడిన చలివేంద్రం ఏర్పాటు చేశామని పూర్వ విద్యార్థులు తెలిపారు. స్థానిక ప్రజల, ప్రయాణికులు ఈ అవకాశాన్ని.సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మురళి, చంద్ర, లక్ష్మణ్, ఆనంద్, రాజా, హేమంత్, సురేష్, గోవర్ధన్, ఏకాంబరం పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయండి

వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - వెంకటగిరి: క్షేత్రస్థాయి నుంచి వైసీపీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కమార్ రెడ్డి, మాజీ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ యనమల నాగార్జున యాదవ్‌లు తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలోని వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ 2.0 లో అధికారంలోకి వచ్చాక కార్యకర్తల కోసం ఎలా పనిచేస్తానో చూపిస్తానని మాజీ సీఎం వైయస్ జగన్ కేడర్ కు భరోసా ఇస్తుండడం వారిలో నమ్మకాన్ని, రెట్టింపు ఉత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు. అధ్యయనం చేసేందుకు వెంకటగిరి నియోజకవర్గాన్ని వైసిపి అధిష్టానం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందని నాగార్జున యాదవ్ తెలిపారు. అంతకుముందు ఉగ్రవాదుల దాడి మృతులకు నివాళులర్పించారు.

నిరుపేదలకు అల్పాహారం పంపిణీ



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాలలో 150 మంది నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదకొండేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో చలివేంద్రాల నిర్వహణ, విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ, నిరుపేదలకు దుస్తులు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్, దగ్గోలు సురేంద్రబాబు, కె శ్రీనివాసన్, షేక్ నాయకుల ఫయాజ్, ఎండి. గౌస్ అడ్వకేట్ ఖాషిఫ్, ఎండి. ఖీజర్ సయ్యద్ నియామతుల్లా పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే

వంతెనల నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



వంతెనల నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -నాగలాపురం: ప్రజల అభివృద్ధి, సంక్షేమమే చంద్రన్న ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. నాగలాపురం మండలంలో రెండు వంతెనలకు ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. ఉదయం మండలంలోని నారాయణ రాజు కండ్రిగకు చేరుకుని గొడ్డేటి వాగు వంతెన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం వెంబాక్కం పంచాయతీలోని గోపాలపురం చేరుకొని మరో బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిచ్చాటూరు, నాగలాపురం మండలాలను కలిపే రోడ్డు పై నారాయణరాజు కండ్రిగ వద్ద ఉన్న గొడ్డేటి వాగు బ్రిడ్జి గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కూలిపోయి రెండు మండలాల ప్రజలు రాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. నాగలాపురం మండలం లోని వేంబాక్కం పంచాయతీ లోని గోపాలపురం సమీపంలోని వంతెన తుపాను ధాటికి కుప్పకూలి పోయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రెండు వంతెనలు పునఃనిర్మించాలని కోరుతూ ప్రభుత్వాన్ని కోరగా రెండు పనులు మంజూరు చేస్తూ నిధులు విడుదల చేసి, టెండర్ల ప్రక్రియను సైతం పూర్తి చేసిందన్నారు. వీటితో పాటు మిగిలిన వంతెనలు, రోడ్ల నిర్మాణ పనులకు ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపామని, నిధులు మంజూరు అయిన వెంటనే భూమి పూజ చేసి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపిలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ల తనిఖీ



పోలీసు స్టేషన్‌లను తనిఖీ చేస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట. పుత్తూరు, నారాయణవనం పోలీస్ స్టేషన్లను. తిరుపతి ఎస్‌పి హర్షవర్ధన్ రాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తనిఖీల్లో భాగంగా అన్ని స్టేషన్లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించామని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నోటీసు బోర్డులో నూతన చట్టాలను రాసి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. వివిధ కేసుల్లో నమోదైన వాహనాలను పరిశీలించిన కోర్టు అనుమతి తీసుకుని డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. పుత్తూరు డివిజన్ పరిధిలో ప్రమాదాలు, ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక చొరవ చూపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవికుమార్, సి సురేంద్ర నాయుడు, ఎస్ఐ ఓబులేష్, వడమాల పేట సీఐ సాధి ఆలీ, ఎస్ బి ఎస్సై ధర్మారెడ్డి ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అందాల పోటీలు సంస్కృతికి విరుద్ధం

- మహిళలు స్వశక్తితో ఎదగాలి - సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : అందాల పోటీలు సంస్కృతికి విరుద్ధమని , మహిళలు స్వశక్తితో పైకి ఎదగాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని బొడ్డు చౌక ప్రాంతంలో ఉన్న లలిత ఎక్స్ క్లూజివ్ అవుట్ లెట్ - కావేరి ఫుడ్ ప్రొడక్ట్స్ ను సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందు గూడూరు పోటు పాలెం జాతీయ రహదారి వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం కావేరి ప్రొడక్ట్స్ షాప్ ప్రతినిధులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పలువురు శాలువా , పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా కె నారాయణ మాట్లాడుతూ త్వరలో తెలంగాణలో మహిళలకు అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందాల పోటీల పేరుతో మహిళలను విధిల్లోకి తీసుకు రావడం ఎంత వరకు సబబు అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ప్రభుత్వాలు పని చేయాలని సూచించారు. ఎంతో పేరు , ప్రఖ్యాతులు కల్గిన లలిత బ్రాండ్ ప్రొడక్ట్స్ ను గూడూరు ప్రజలకు అందిస్తున్న కావేరి ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రతినిధులు పావని , సునీల్ కుమార్ ను అభినందించారు.ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి హాస్పిటల్ అధినేతలు డాక్టర్ కె.రమణయ్య , డాక్టర్ నిర్మల ,కావేరి ఫుడ్ ప్రొడక్ట్స్ యజమానులు పావని , సునీల్ కుమార్ , సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ నాయుడు , సీపీఐ జిల్లా కార్యదర్శి మురళీ , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , చిన్నం పెంచలయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయం: మాజీ ఎంపీపీ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. మండలంలోని అనుపల్లి పంచాయతీ గోకులాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు విద్యా మంత్రి లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని రూ. 13 లక్షల రూపాయలు సర్వ శిక్ష అభియాన్ నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే శిక్షణ పొందిన, అనుభవం ఉన్న ఉపాధ్యాయుల ద్వారా విద్య బోధన లభిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలలో ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే ఉత్తమ ఉత్తీర్ణత శాతం సాధించారనే విషయం ఆమె గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. నాణ్యమైన విద్యను అందించేందుకు మోడల్ స్కూళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని మోడల్ స్కూల్ లో చదివే విద్యార్థులకు రవాణా ఛార్జీలు, ఉచిత పుస్తకాలు, భోజనం, యూనిఫామ్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఇంజనీరింగ్ అధికారి చంద్ర, స్థానిక టిడిపి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, జవహర్ రాయల్, మహేష్, పంతల చిట్టిబాబు, మునిరత్నం నాయుడు, ప్రకాష్, నరేష్ రెడ్డి, రమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




పాఠశాల గదుల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎంపిపి

అందరి ఆమోదంతోనే పనులు

మున్సిపల్ చైర్మన్ ఎ హరి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపాల్టీలో కౌన్సిలర్ల అందరి ఆమోదంతోనే పనులు చేస్తున్నామని నిధులు ఎలాంటి దుర్వినియోగం కాలేదని పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ ఏ హరి పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాల్టీ సర్వ సభ్య సమావేశం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అజెండా చదివి వినిపించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపాల్టీలో డ్రైనేజీ వ్యవస్థ చాలా దారుణంగా ఉందని తాము ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మున్సిపల్ పార్కులో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పదేపదే చెప్పినా ఆ పనులు చేయడం లేదని పార్కులో వాకింగ్ చేసేవారు, మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఉన్నారని, వారి కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పదే పదే చెప్పినా వాటికి నిధులు అనుమతి లేదని చెబుతున్నారు. ఉరవ కాలువ ఆక్రమణకు గురవుతోందని, సర్వే చేసి వర్షపు నీరు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. టిడిపి కౌన్సిలర్ గాలి జీవరత్నాలు నాయుడు మాట్లాడుతూ కాశ్మీరు ఉగ్రవాది దాడులను నిరసిస్తూ మృతులకు నివాళులర్పించారు. చెత్త సేకరణకు 13 బ్యాటరీ వాహనాలు వున్నాయని అందులో రెండో మూడో వినియోగంలో వున్నాయని, మిగిలినవి మూల పడేశారన్నారు. వాటిపై దృష్టి సాధించాలని కోరారు. వేసవి దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మరో కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డుల్లో కౌన్సిలర్లకు తెలిసి పనులు చేస్తే వార్డు ప్రజలకు చెప్పేందుకు వీలు వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ, వైస్ ఛైర్మన్ డి జయప్రకాష్, కౌన్సిలర్లు, డి ఈ చంద్రశేఖర్, ఏఈలు ఇతర శాఖ. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ ఎ హరి

క్రైం న్యూస్

రైలు కింద పడి యువకుడు మృతి



గిరిబాబు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి -దొరవారిసత్రం: రైలు కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. కట్టువపల్లికి చెందిన అందలమాల సుబ్బయ్యకు ఒక్కగా నొక్క కుమారుడు అందలమాల చెంగయ్య(17)ఉరఫ్ గిరిబాబు ఇటీవల ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణుడయ్యారు. బుధవారం ఉదయం ఆ గ్రామంలో ఓ వివాహ వేడుకలో ఉదయం ఏడు గంటల వరకు కనిపించిన యువకుడు బుధవారం ఉదయం 9.30 పైన దొరవారిసత్రం మండల పరిధిలోని కృష్ణాపురం సమీపంలో రైలు పట్టాలపై పడి విగత జీవుడుగా కనిపించాడు. ఈ సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట జి ఆర్ పి పోలీసులు మృతదేహం కట్టువపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సూళ్లూరుపేట సిహెచ్‌సి తరలించారు. విద్యార్థి మృతికి గల కారణాలు తెలియ రాలేదు. ఆ గ్రామంలో మంచి యువకుడిగా పేరు తెచ్చుకున్న గిరిబాబు మృతి చెందడంపై ఆ గ్రామం కన్నీటి సంద్రమైంది. గతంలోనూ గిరిబాబు మృతి చెందిన ప్రాంతంలోనే మరో యువకుడు చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మండల పరిధిలోని కోటపోలూరు పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుళ్లను సూళ్లూరుపేట పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్ఐ బ్రహ్మానాయుడు నేతృత్వంలో పోలీస్ సిబ్బంది పొలాల్లోకి వెళ్లి చాకచక్యంగా పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. ఆరుగురు నిందితుల నుండి 9110 రూపాయల నగదుతో పాటు, 4 బైకులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట, గ్యాంబ్లింగ్, బెట్టింగ్ లు లాంటి నిషేధిత జూదంలో ఎవరైనా పట్టుబడితే ఉపేక్షించేది లేదని ఎస్ఐ హెచ్చరించాడు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

ప్రజాశక్తి -తిరుమల: తిరుమలలో మాంగల్య పూజ పేరిట భక్తులను మోసం చేసిన తమిళనాడుకు చెందిన అంతర్‌రాష్ట్ర దొంగను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. తమిళనాడుకు చెందిన మురుగన్ నాగరాజు అలియాస్ శంకరరావును తిరుమల వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. తిరుమలలో తమిళనాడు రాష్ట్రానికి ముగ్గురు మహిళా భక్తులను మోసంచేసి సుమారు రూ.13 లక్షల విలువైన బంగారు ఆభరణాలను అపహరించాడు. ఈ ఘటనపై తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై మూడు కేసులు నమోదయ్యాయి.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి సర్వీస్ రోడ్లో చంద్రగిరి నూర్ జంక్షన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన బుధవారం ఉదయం చోటు చసుకుంది. గాయపడ్డవారిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసులు కథనం మేరకు..చంద్రగిరి ఇందిరమ్మ కాలనీకి చెందిన సంతోష్ కుమార్ (46) తన ద్విచక్ర వాహనంలో చంద్రగిరి వైపు వెళుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ద్విచక్ర వాహనదారులకు ఇద్దరికీ గాయాలయ్యాయి. సమాచారం అందుకుని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సంతోష్ కుమార్ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు.

కోట బార్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు

ప్రజాశక్తి-కోట : అన్ బిన్ సువడుగల్ సంస్థ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులకు సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి బుధవారం సన్మానం చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కోట బార్ అసోసియేషన్ సభ్యులను ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆన్ బిన్ సువడుగల్ సంస్థ ద్వారా సన్మానించారు. ముందు అధ్యక్షులు గా ఎనికైన ఎన్. మధుసూదన్ రావు,వైస్ ప్రెసిడెంట్ అత్తికాయల మోహన్,ప్రధాన కార్యదర్శి పుచ్చలపల్లి.వెంకట రమణయ్య, కోశాధికారి కాటయ్య, బాబు రెడ్డి లను శాలువాలు, పూలమాలలుతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. నూతన కార్యవర్గ సభ్యులకు బహుమనం ప్రదానం చేశారు.ఈ కార్యక్రమలో వారు మాట్లాడుతూ పెద్దలు పక్షాన కుల,మతాలకు అతీతంగా ఉండి,అందరికీ సేవ భావం,సేవా దృత్పథంతో వారికి న్యాయం చేస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి నాయకులు వీరూ మాదవ్,అన్ బిన్ సువడుగల్ సంస్థ డైరెక్టర్ భూపతి.మోహన్ సాయి, నందలహోదరులు రిటైర్డ్ డాక్టరు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పీలేరు 11వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.No. 22 of 2024
I.A.No.39 of 2021 in A.S.No: 6/2021

శ్రీ R. జానకి రామయ్య. ...పిటిషనర్ / అప్పీల్‌దారు

Vs

గ్రామ పంచాయతీ, వాయల్పాడు, Rep. by పంచాయత్ సెక్రటరీ మరియు వగైరాలు. ...రెస్పాండెంట్స్

5వ రెస్పాండెంట్స్‌నకు నోటీసు

రెస్పాండెంట్ నెం.5 :

5. గొల్లపల్లి అహమద్ అబ్దుల్ సలాం, S/o లేట్ G. షేక్ అబ్దుల్ సలాం @ గొల్లపల్లి సయ్యద్ అబ్దుల్ సలాం, నివాసం: D.No: 20-2-630-A, పెద్ద బావి వీధి, కొర్లకుంట, మారుతీ నగర్, తిరుపతి.

పై పిటిషనర్ దాఖలు చేసిన పై పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తమై పై కనిన పిటిషన్‌ను తేది: 08.05. 2025వ తేదీన వాయిదా వేసిఉన్నారు, కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 08.05. 2025 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియచేయడమైనది.

//By Order of Court//
K. సుధాకర రెడ్డి
న్యాయవాది, పీలేరు.

మహారాజశ్రీ పీలేరు 11వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.No. 21 of 2024 in A.S.No: 6/2021

శ్రీ R. జానకి రామయ్య. ...పిటిషనర్ / అప్పీల్‌దారు

Vs

గ్రామ పంచాయతీ, వాయల్పాడు, Rep. by పంచాయత్ సెక్రటరీ మరియు వగైరాలు. ...రెస్పాండెంట్స్

5వ రెస్పాండెంట్స్‌నకు నోటీసు

రెస్పాండెంట్ నెం.5 :

5. గొల్లపల్లి అహమద్ అబ్దుల్ సలాం, S/o లేట్ G. షేక్ అబ్దుల్ సలాం @ గొల్లపల్లి సయ్యద్ అబ్దుల్ సలాం, నివాసం: D.No: 20-2-630-A, పెద్ద బావి వీధి, కొర్లకుంట, మారుతీ నగర్, తిరుపతి.

పై పిటిషనర్ దాఖలు చేసిన పై పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తమై పై కనిన పిటిషన్‌ను తేది: 08.05. 2025వ తేదీన వాయిదా వేసిఉన్నారు, కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 08.05. 2025 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియచేయడమైనది.

//By Order of Court//
K. సుధాకర రెడ్డి
న్యాయవాది, పీలేరు.

నగరపాలక కార్యదర్శికి ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా ఉద్యోగ విరమణ చేసిన రాధికా రెడ్డి కి సన్మాన కార్యక్రమం నగరపాలక అధికారులు, తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం సాయంత్రం గనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాధికా రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికారు. నగర మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఆమె శేష జీవితం కుటుంబ సభ్యులతోఆనందంగా గడపాలని కోరారు. కర్నూల్ ప్రాజెక్ట్ డైరెక్టరుగా బాధ్యతలు నిర్వహిస్తూ2022లో బదిలీపై తిరుపతి నగరపాలక సంస్థ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకొని బుధవారం ఉద్యోగ విరమణ పొందిన రాధికా రెడ్డి గత మూడు సంవత్సరాలలో అంకితభావంతో సేవలందించారని వారు ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఉప మేయర్ మునికృష్ణ మాట్లాడుతూ మీ సేవలు శాఖ అధికారులకు అందించారని, వారు విధులు సమర్ధవంతంగా నిర్వహించి ఇటు నగరపాలక కార్యాలయానికి, వారి కుటుంబానికి మంచి పేరు తీసుకువచ్చారని అభినందించారు. అదనపు కమిషనర్, ఉప కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు అంకితమైన మీ సమయం, శక్తి అన్ని వినియోగించి సుదీర్ఘకాలంగా సేవలందించిన మీకు నగరపాలక తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన కార్యదర్శి రాధికా రెడ్డి దంపతులకు మేయర్, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష తో పాటు ఉప మేయర్ ఆర్.సి. మునికృష్ణ, ఇన్చార్జ్ కమిషనర్ అమరయ్య, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి,యుస్.సి. శ్యామ్ సుందర్, మున్సిపల్ ఇంజనీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, రవి, ఆరోగ్యాధికారి డాక్టర్ యువ అన్వేష్, డి.ఈలు, అధికారులు పాల్గొన్నారు.



నగర పాలక కార్యదర్శికి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

మేడేని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్టీయూ డివిజన్ నాయకులు జాకీర్ పిలుపునిచ్చారు. బుధవారం మేడే దినోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. గురువారం మే డే పతాకావిష్కరణ అనంతరం శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం నుంచి 300 మంది అంగన్వాడీ కార్యకర్తలతో మెగా ర్యాలీ ఉంటుందని తెలిపారు. అంగన్వాడీలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ :

స్థానిక తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాలు 2వ తేదీ వరకు శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ భగవద్ రామానుజాచార్యులపై సాహితీ సదస్సు, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 30వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ప్రారంభమయ్యాయి.

ఆలయానికి భూ దానం

ప్రజాశక్తి- కుప్పం రూరల్ :

కుప్పం పట్టణంలో వెలిసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థాన పాలకమండలి చేపట్టిన భూ దాన కార్యక్రమానికి శాంతిపురం మండలం కర్లగట్ట గ్రామానికి చెందిన యూనిట్ ఇన్చార్జి గిరిప్రసాద్ రూ.15వేలు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని అందుకున్న ఆలయ కమిటీ అధ్యక్షులు బిఎంకె.రవిచంద్రబాబు, పాలకమండలి సభ్యులు దాతను అభినందిస్తూ వారు వారి కుటుంబసభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. టిడిపి నాయకులు గోపీనాథ్, బాలు, మణిగోపాల్, జయరామ్ నాయుడు, మణి పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ మండలం పల్లమాల పంచాయతీలోని ఏడు గ్రామాలు, కృష్ణాపురం గ్రామం రైతులకు ప్రజా ప్రగతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జి వారి సహకారం తో ప్రకృతి వ్యవసాయం పై బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రగతి ట్రస్ట్ చైర్మన్ ఎం శ్రీనివాసులు, సంస్థ నుంచి మోహన ,ఏపీ ఏడి డిపిఎం నుండి ప్రతాపరెడ్డి, వారి సిబ్బంది, ఆదర్శ రైతులు మునికృష్ణయ్య , మునయ్య నాయుడు, విజయ్ నాయుడు, శంకర్ నిరంజన్ రెడ్డి, వెంకటలక్ష్మి హాజరయ్యారు. ముఖ్యంగా ప్రజా ప్రగతి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలు వాటి నుండి రైతులు బయటపడడానికి చేయవలసిన వివిధ కార్యక్రమాలు ప్రకృతి వ్యవసాయం గురించి తెలియజేయడం జరిగినది. తర్వాత డిపిఎం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం రైతులు పరిస్థితులు ఆహార కాలుష్యాన్ని ఆరోగ్య పరిస్థితుల పైన వివరించి ఈ సమస్యల నుండి బయటపడడానికి ప్రకృతి వ్యవసాయం ఒకటే, అందరూ ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తూ ఆదర్శ రైతులగా తయారు కావాలని తెలిపారు. తర్వాత సిఐ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులందరూ శ్రద్ధ చూపించి కాలుష్యం లేని ఆహార పంటలు పండించాలని తెలిపారని, ఎస్సై మాట్లాడుతూ పూర్వకాలం మన తాత ముత్తాతలు వ్యవసాయం చేయాలంటే ఆ పశువులు ఎరువు చెట్లు ఆకులతో పంట పండించడం ద్వారా ఆరోగ్యకర పంటలు పండిస్తూ ప్రజలకి ఎటువంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉన్నామని తిరిగి అదే పద్ధతిలో వ్యవసాయం చేయాలని తెలిపారు. తర్వాత ఆదర్శ రైతులు వారు ప్రతీ వ్యవసాయం ద్వారా చేసిన్న అనుభవాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి పలమాల పంచాయతీ, కృష్ణపురం గ్రామం నుండి 100 మంది రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం నందు ప్రజా ప్రగతి ట్రస్ట్ నుండి ప్రాజెక్ట్ మేనేజర్ నాగరాజు సుధీర్ గాంధీ సుబ్రహ్మాణ్యం ఓంకార్ తిరుపాల్ దేవేంద్ర చెంచురామిరెడ్డి రాధాకృష్ణమూర్తి చంద్రిక హాజరయ్యారు.

మైనార్టీ కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లకు మండలంలోని స్థానికులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో అరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ, క్రిస్టియన్స్ కు చెందినవారు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక అభివృద్ధి జీవనోపాధి కల్పన దిశగా బ్యాంకుల అనుసంధానంతో సబ్సిడీ లోన్లు అందిస్తామని పేర్కొన్నారు. ఇందులో ముస్లిం, క్రిస్టియన్స్, జైన్, సిక్ బుద్ధిష్ట్, పార్సి కులానికి చెందినవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని తెలిపారు. ఈ కులానికి చెందిన వారికి స్వయం ఉపాధి కల్పించే దిశగా వ్యవసాయం, పశువుల పెంపకం, రవాణా రంగం, పరిశ్రమ, వ్యాపార రంగాలలో రాణించడానికి 32 రకాల యూనిట్లకు సంబంధించి బ్యాంకు లింకేజీ తో అర్హత గల వారికి సబ్సిడీ రుణాలు ఇస్తారని తెలిపారు. ఈ కులాలకు సంబంధించిన వారు 21 నుంచి 50 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండి తెల్ల రేషన్ కార్డు, కుల ధ్రువ పత్రము , ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ కలిగి ఉండి ఏప్రిల్ 25వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో అరుణ కోరారు.





బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: యాక్సిస్టు టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ లో భాగంగా అక్షయ తృతీయను పురస్కరించుకొని బాల్యవివాహాలు జరగబోతాయని ముందస్తు ఆలోచనతో భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో, జిల్లాలలో స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో వివిధ దేవాలయాలు, చర్చిలు, మసీదులలోని మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలో మసీదులో ఇమామ్స్, ముస్లిం కుల పెద్దలతో ప్రగతి సంస్థ బాల్య వివాహాల పైన అవగాహన సదస్సు ఏర్పరిచి, బాల్య వివాహాల వల్ల కలిగేటువంటి నష్టాలను మరియు వాటికి సంబంధించిన చట్టాల గురించి వివరించారు. బాల్య వివాహాలు నిర్మూలించడంలో మత పెద్దలు పురోహితులు, పాస్టర్లు, ఇమామ్లు సహకరించాలని కోరారు. మన సమాజాన్ని బాల్య వివాహాలు లేని సమాజంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరం భాగస్వామి అవ్వాలని వారందరితో కలిసి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కెవి రమణ మత పెద్దలతో మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం దేశంలోనే అతిపెద్ద ప్రజా సంఘాల నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జేఆర్సీ) లో భాగస్వామమైన ప్రగతి సంస్థ బాల్య వివాహాలను నివారించడానికి వివిధ మత పెద్దలతో అవగాహనా కార్యక్రమం చేపట్టామని, మత పెద్దల నుంచి అందుతున్న సహకారం, మద్దతు అమోఘమని ఆయన పేర్కొన్నారు. మత పెద్దల సహకారంతో పూర్తిగా బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమం సాధ్యపడుతుందని, వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నామని ఆయన తెలిపారు. మత పెద్దలు కూడా తమకు సహకరించి, ప్రభుత్వం ద్వారా బాల్య వివాహాల గురించి వచ్చినటువంటి షరతులను పాటిస్తూ బాల్య విహానును చేయడం లేదని వారందరూ తెలియజేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. నేడు జిల్లాలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలు ముందు బాల్యవాహాలు చేయరాదని స్పష్టంగా రాసి ఉన్న హెచ్చరిక బోర్డులు ఉంచామని తెలిపారు. లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించడానికి పోక్సు చట్టం, ఇతర చట్టాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు, పోలీస్ వారు, మీడియా, మరియు వివిధ రకాల సంస్థలు పనిచేస్తున్నాయని ఆయన వివరించారు. 2030 నాటికి మన దేశాన్ని బాల్య వివాహ రహిత భారతదేశం గా తీర్చిదిద్దరంలో మనమందరం భాగస్వామ్యం అవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్ రాజారెడ్డి, నారాయణ, ఆధార్ పౌడంషన్ ప్రెసిడెంట్ ఎస్ ఎం రఫీ, మసీద్ కమిటీ ప్రెసిడెంట్ అబూబకర్, దౌలత్, పి. ఉబేదుల్లా, నూరుల్లా, పి. నాసిర్ , సివి రామరాజు, సి నాగరాజు రెడ్డి, మండల కోఆర్డినేటర్స్ జయలక్ష్మి పాల్గొన్నారు.

మీ గ్రామానికి చెత్త సేకరణ బండి వస్తోందా?

జిల్లా గ్రామీణ అభివృద్ధి పంచాయతీ అధికారిణి సుశీలా దేవి

ప్రజాశక్తి -దొరవారిసత్రం : 'మీ గ్రామానికి చెత్త సేకరణ రిక్షా బండి వస్తుందా? చెత్త సేకరణ జరుగుతుందా? వారంలో ఎన్ని రోజులు వస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి పంచాయతీ అధికారిణి సుశీలా దేవి ఆరా తీశారు. బుధవారం ఆమె దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని (కంపోస్ట్యార్డ్) పనితీరును పరిశీలించారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి గ్రీన్ అంబాసిడర్ లు ఏ విధమైన పద్ధతిలో చెత్త సేకరణ జరుగుతోందని ప్రశ్నించారు. సంపద తయారీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో సేకరించిన చెత్త ద్వారా కృత్రిమ కంపోస్ట్ ఎరువును ఉత్పత్తికి ఉపయోగించాలని సూచించారు.పర్యవేక్షణ అనంతరం పంచాయతీ పరిధిలో ఉన్న కొప్పారెడ్డి పాలెం గ్రామంలోని పురవీధులను పరిశీలించారు.మీ గ్రామంలో ని తడి పొడి చెత్త లను సేకరించి తీసుకు వెళ్లడానికి బండి వారంలో ఎన్ని రోజులు వస్తుందని ప్రశ్నించారు. వారంలో మూడు రోజులు మాత్రమే వస్తుం దని సమాధానం ఇచ్చారు. ఆశించిన మేర కృత్రిమ సంపద తయారీ కేంద్రంలో పరిస్థితులు లేవని,ఇంకా అభివృద్ధి చేసుకోవాలని కార్యదర్శి కి సూచించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ రవీంద్రబాబు, ఎంపీడీవో గోవర్ధన్, ఇన్చార్జి కార్యదర్శి రామయ్య లు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రపంచ కార్మిక దినోత్సవ



ఎడివిటి ఫీచర్ - తిరుపతి జిల్లా   పేజీలు -16   ప్రత్యేక సంచిక   గురువారం 01 మే 2025



కార్మిక చట్టాలను కాపాడుకోవడమే...

నేటి 'మేడే' కర్తవ్యం



మేడే....ఓ మహత్తర పోరాటం పురుడుపోసుకున్న రోజు.   ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు. అంతేకాదు ఓ అరుణతారను శ్రామికులకు, కష్టజీవులకు అందించిన రోజు. 18వ శతాబ్దంలోనే యంత్రాలను ప్రవేశపెట్టడం ద్వారా పారిశ్రామికీకరణను ప్రారంభించిన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు....శ్రామిక ప్రజల శ్రమశక్తిని నిలువెల్లా దోచుకున్నారు. ఇందుకోసం శ్రామికులకు అమానుష శిక్షలు వేయడం.. చివరకు కొట్టి చంపడం వంటి క్రూరాతి క్రూరమైన చర్యలకు తెగబడ్డారు. ఈ నేపథ్యంలో 1886 మేలో అమెరికా దేశం చికాగో నగరంలోని హే మార్కెట్లో సమ్మె చేస్తున్న నలుగురు కార్మిక నేతలను పెట్టుబడిదారులు కాల్చి చంపారు. మే 4న మరో నలుగురు కార్మికులను కోర్టులో విచారించి 1887 నవంబర్ 11న నిర్ధాక్షిణ్యంగా ఉరివేసి చంపారు. దీంతో కార్మిక లోకం ఉవ్వెత్తున ఎగసింది. శ్రమజీవుల స్వేచ్ఛా సంకేతమైన అరుణ పతాకం రెపరెపలాడింది. అదే నేటికీ దోపిడీకి గురువుతున్న శ్రామికులకు, కార్మికులకూ వెలుగు దిక్సూచిగా ఉంది. అలాగే కార్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన మే డే రోజునే (1913 మే 1న) దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, భారత దేశ కార్మికవర్గ పార్టీ అగ్రనేత, పేదల పెన్నిధి, మహోన్నత నేత పుచ్చలపల్లి సుందరయ్య గారు జన్మించారు. ఆ మహానేత జయంతినీ శ్రామికులు, కార్మికులు...యావత్ ప్రజానీకం జరుపుకుంటూ స్ఫూర్తి పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే మే డే దీక్షా దినానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మేడే విశిష్టత, మహానేత సుందరయ్య స్ఫూర్తిదాయక జీవితం, పాలకుల విధానాల కారణంగా వివిధ రంగాలపై పడుతున్న ప్రభావాలపై అనేక వ్యాసాలతో ప్రజాశక్తి ఈ ప్రత్యేక సంచికను తీసుకొస్తోంది. ఎప్పటిలాగే ఆదరిస్తారని ఆశిస్తూ...

3లో









'వలస' కార్మికుల...

'వెట్టి'బతుకులు



ఒంగోలు జిల్లాలో పనుల్లేక శ్రీకాళహస్తికి వలస వచ్చి, తిరుపతిలో భవన నిర్మాణ పనుల్లో మృతిచెందిన కార్మికుడు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

ఉన్నచోట ఉపాధి లేక, పొట్ట కూటికోసం కడుపు చేత పట్టుకుని పని కోసం వందల కిలోమీటర్లు దాటి మన జిల్లాకు వస్తున్న వలస కార్మికులు కష్టాల కడలిలో కన్నీటి ప్రయాణం సాగిస్తున్నారు. ప్రభుత్వాల నుంచి ఎలాంటి సాయం అందక, కార్మిక చట్టాలు అమలుకు నోచుకోక తీవ్ర దుర్భిక్షంలో మగ్గిపోతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులు కష్టాల నడుమ కన్నీళ్ల జీవనం సాగిస్తున్నారు. జిల్లాల పునర్విభజనలో కొత్త జిల్లాగా ఏర్పడ్డ తిరుపతి జిల్లాలోనైనా కార్మిక శాఖ మేల్కొని, వలస కార్మికులకు చట్టాన్ని (మైగ్రేషన్ యాక్టు) అమలు చేసి న్యాయం చేస్తారా అన్న ఆశతో కార్మికులు ఎదురుచూస్తున్నారు. ఒరిస్సా, పశ్చిమబెంగాల్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వలస కార్మికులు ఇక్కడకు వస్తుండటం గమనార్హం.

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇండస్ట్రీయల్ కారిడార్ గా దినదినాభివద్ధి చెందుతోంది. రేణిగుంట, శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల పరిధిలో వందలాది పరిశ్రమలు, క్వారీలు, క్రషర్లు, ఇటుక బట్టీల్లో వేలాది మంది వలస కార్మికులు పని చేస్తున్నారు. పాలకులు, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వీరందరూ కార్మిక సంక్షేమానికి దూరంగా జీవనం సాగిస్తున్న వలస కార్మికులు పడుతున్న ఇబ్బందులపై కార్మిక దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి' ప్రత్యేక కథనం...

జిల్లాల పునర్వవస్తీకరణ అనంతరం ఏర్పడ్డ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి పారిశ్రామికవాడగా ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి ప్రాంతంలో ఫార్మ, స్టీల్ పరిశ్రమలతో పాటు, ఇటుక బట్టీలు, క్వారీలు, క్రషర్లలో ఎక్కువశాతం ఒరిస్సా, కలకత్తా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది మంది వలస కార్మికులు పొట్టకూటి కోసం పరిశ్రమల్లో కార్మికులుగా పని చేస్తున్నారు. అదేవిధంగా భవన నిర్మాణ రంగంలో కూడా వందలమంది వలస కార్మికులు పనిచేస్తున్నారు. కార్మిక చట్టం ప్రకారం కార్మిక శాఖ అధికారులు వలస కార్మిక చట్టాన్ని అనుసరించి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వివరాలన్నింటినీ సేకరించాల్సి ఉంది. అయితే ఈ ప్రాంతంలో వలస కార్మిక చట్టం అమలు జరగలేదు. వలస కార్మికులు ఎంతమంది, ఏ పరిశ్రమలో పని చేస్తున్నారు.? ఎక్కడ నివాసముంటున్నారు.? వారికి జీతం ఎంత ఇస్తున్నారు..? తదితర వివరాలు సైతం కార్మిక శాఖ వద్ద లేకపోవడం గమనార్హం. కార్మిక కాంట్రాక్టర్ నుంచి కార్మికులను దిగుమతి చేసుకుని ఆ కార్మికులకు కనీస మౌలిక సౌకర్యాలు సైతం కల్పించకుండా ఒకే గదిలో 5 నుంచి 10 మందిని ఉంచేస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారు. నిబంధనల మేరకు 8 గంటల పని విధానం ఉంటే ఇక్కడ 12 గంటలు పనిచేయించుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. వేతనాలు సైతం తక్కువగానే ఇస్తున్నారు. ఒక్క రోజు విధులకు హాజరు కాకపోయినా ఆ రోజు వేతనంలో కోత విధిస్తున్నారు. కనీసం వారు నివాసం ఉండడానికి అయినా మంచి గదులు కేటాయిస్తారా..? అంటే అదీ లేదు. ఆయా పరిశ్రమల యాజమాన్యాలు కేటాయించిన చిన్న గదుల్లో పదుల సంఖ్యలో వలస కార్మికులు బిక్కుబిక్కుమంటూ జీవనం చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ ప్రాంతంలో వలస కార్మికులు ఇంత దుర్భరంగా జీవిస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన కార్మిక శాఖ మాత్రం నిద్రమత్తులో నుంచి బయటకు రావడం లేదు. కనీసం నూతన జిల్లా కార్మిక శాఖ అధికారులైన ఈ పరిశ్రమలపై తనిఖీలు నిర్వహించి, వలస కార్మిక చట్టాన్ని అమలు చేసి, వలస కార్మికుల వివరాలను సేకరించి, వారికి కార్మిక చట్టం ప్రకారం అందాల్సిన సౌకర్యాలు అందిస్తారన్న ఆశతో కార్మికులు ఎదురుచూస్తున్నారు.

వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి: పెనగడం గురవయ్య, సిఐటియు



శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని పారిశ్రామికవాడల్లో కార్మిక చట్టాన్ని అమలు చేయాలి. కార్మికుల వివరాలను వెంటనే సేకరించాలి. విధులు నిర్వహిస్తున్న వలస కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా నివాస స్థలాలలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాల్సిన అవసరం ఉంది. ప్రతి నెలా ప్రత్యేక వైద్యులతో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి. లేకుంటే ఉద్యమం తప్పదు.

కార్మిక చట్టాల అమలుకు కృషి చేస్తాం: జి. రంగనాథ్, అసిస్టెంట్ కార్మిక అధికారి, శ్రీకాళహస్తి



పరిశ్రమల్లో పని చేస్తున్న వలస కార్మికుల వివరాలను విధిగా నమోదు చేస్తున్నాం. వారికి జీవిత, ఆరోగ్య భద్రత కల్పించడంలో సహకారమందిస్తున్నాం. కార్మిక చట్టాల అమలులో సుప్రీం ఆదేశాలను పాటిస్తున్నాం.

మాల్స్‌లో మహిళల శ్రమ దోపిడీ

పరిశ్రమల్లోనూ అత్తెసరు వేతనాలు
కార్మిక శాఖలో కాకి లెక్కలు
పట్టీపట్టనట్లు లేబర్ అధికారులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

నిన్న మొన్నటి వరకూ వంటింటికే పరిమితమైన మహిళలు నేడు ఇంటికే పెద్ద దిక్కుగా మారారు. బయటకు వెళ్లి ఉద్యోగాలు చేయగలం, వ్యాపారాలు నిర్వహించగలమని నిరూపించుకుంటున్నారు. అందుకే దేశ శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం దాదాపు 30 శాతానికి పెరిగిందని కేంద్ర అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అంతేకాదు, మగవారికంటే ఆడవాళ్లే ఎక్కువ కష్టపడి పని చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మారుతోన్న సాంకేతికతకు అనుగుణంగా పనిచేసే మహిళలు రీస్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ నైపుణ్యాలూ నేర్చుకుంటూ పురుషులతో ధీటుగా ఉపాధి రంగంలో రాణిస్తున్నారు. తద్వారా మహిళలు అత్యధికంగా పురుషుల కంటే ఉపాధి అవకాశాలను దక్కించుకుంటున్నారు. తమ సొంతకాళ్లపై నిలబడుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే ఉపాధి రంగంలో అతి పెద్ద మానవ వనరుగా మారిన మహిళా శక్తిని పరిశ్రమలు, కార్పొరేట్ యాజమాన్యాలు దోచుకుంటున్నాయి. శ్రమకు తగ్గ వేతనాన్ని చెల్లించకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయి. పేదరికం.. కుటుంబ పోషణ వెరసి.. మహిళలు చాలీ చాలని వేతనాలతో సర్దుకుపోతూ వెట్టి చేస్తున్నారు.

కార్మిక శాఖలో కాకి లెక్కలు!

శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో వందకు పైగా పరిశ్రమలు, 20కి పైగా అతి పెద్ద షాపింగ్ మాళ్ళు, సూపర్ బజార్లు, సూపర్ మార్కెట్లు ఉన్నాయి. వీటన్నింటిలో 20 వేలకు పైగా మహిళలు పనిచేస్తున్నారు. పరిశ్రమల్లో 10 గంటలు, షాపింగ్ మాళ్ళు, సూపర్ మార్కెట్లల్లో 12 గంటల చొప్పున మహిళల చేత పని చేయించుకుంటున్నారు. అయితే వారి శ్రమకు తగ్గా వేతనాన్ని యాజమాన్యాలు చెల్లించడం లేదు. పాత కార్మక చట్టం ప్రకారం కనీస వేతనం రూ. 18 వేలుగా ఉండేది. అయితే సవరించిన చట్టం ప్రకారం కనీస వేతనం అన్ స్కిల్డ్ లేబర్‌కు రూ. 12,080 చెల్లించాల్సి ఉంది. అయితే పరిశ్రమల్లో పది వేలకు మించి మహిళకు వేతనం ఇవ్వడం లేదు. సూపర్ మార్కెట్లు, షాపింగ్ మాల్స్ లో రూ. 6 వేలకు మించి చెల్లించడం లేదు. అయితే కార్మికుల శాఖలో మాత్రం తాము రూ. 13 వేలు ఇవ్వడమే కాకుండా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తున్నట్టుగా కాకి లెక్కలు చెబుతున్నారు. మహిళలను కూర్చుని పని చేయించాలన్న సుప్రీం తీర్పుకు భిన్నంగా 12 గంటలు నిల్చునే యాజమాన్యాలు పని చేయిస్తున్నారు. కనీసం మహిళకు వ్యక్తిగత శుభ్రతకు అక్కడ ప్రాధాన్యతనివ్వడం లేదు. కుటుంబ పోషణే పరమావధిగా భావిస్తున్న మహిళలు ఎంత కష్టమైనా.. నష్టమైనా తమ శ్రమను ధారపోస్తూ యాజమాన్యాలకు కోట్లు ఆర్జించి పెడుతున్నారు. ఈజీ డూయింగ్ బిజినెస్ పేరిట లేబర్ కోడ్లు తెచ్చి కార్పొరేట్లు, యజమాన్యాలకు కనీస వేతన వెసులుబాటు కల్పించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

ఫిర్యాదిస్తే చర్యలు తీసుకుంటాం: రంగనాథ్, ఎల్వీవో శ్రీకాళహస్తి

పదికి మించి వర్కర్లను పెట్టుకున్న దుకాణాలు, మాల్స్ నడిపే యాజమాన్యాలు తప్పనిసరిగా కనీస వేతనం రూ. 12,080 ఇవ్వాలి. అలా లేదని ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం. మహిళలకు వ్యక్తిగత, సామాజిక భద్రతను కల్పించేలా యాజమాన్యాలు వ్యవహరించాలి.ఎవరైనా ఫిర్యాదు ఇస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

నేటి 'మేడే' కర్తవ్యం

8 గంటల పనికై పోరాడి అమరులైన వారి స్ఫూర్తిని కొనసాగించడానికి దీక్షా దినంగా నిర్వహించుకునే 'మేడే'కి ఈ దఫా ప్రత్యేకత ఉంది. ఏ పని గంటల కోసం బలిదానాలు జరిగాయో, ఎందుకోసం ప్రపంచమంతా అట్టుడికిపోయిందో... తిరిగి నాటి పరిస్థితులను మన దేశంలో సష్టించ పూనుకున్నారు నేటి పాలకులు. 8 గంటల పని విధానం రద్దుచేసి రోజుకు 12 గంటల నుంచి 15 గంటల పనిని చట్టబద్ధం చేసింది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం. అందులో భాగమే కార్మిక చట్టాలను హరించి లేబర్ కోడ్‌ల అమలు. ఈ ఏడాది నుంచి అమల్లోకి రానున్న ఈ నూతన పరిస్థితిని అర్థం చేసుకోవడానికి ఈ క్రింది వ్యాసం.

దేశ అభివద్ధి కొరకు ప్రధాని మోడీ వారానికి 100 గంటలు పని చేస్తున్నారని ప్రధాని మోదీలా కాకపోయినా దేశంలోని కార్మిక వర్గం వారానికి 90 గంటలు పనిచేయాలని పిలుపునిచ్చిన మహాత్ములు ఈ దేశంలో తయారయ్యారు. రోజుకు 12 నుంచి 15 గంటలు పని చేస్తే మన ఆర్థిక వ్యవస్థ పది లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుందని కొందరు వ్యాపారవేత్తలు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారు. పెంచాల్సిన పని గంటల గురించి గతంలో ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం చర్చకు తెర తీశారు. ఉద్యోగులు ఆదివారంతో సహా వారానికి 90 గంటలు పని చేయాలని ఆయన సూచించారు. ఎంతసేపు మీరు మీ భార్యలను చూస్తూ ఇంట్లో కూర్చుంటారు. శని ఆదివారాల్లో కూడా తాను పని చేస్తున్నానని, ఉద్యోగుల చేత పనిని చేయించలేక పోయినందుకు విచారిస్తున్నానని, ఆదివారాలు కూడా పనిచేస్తే సంతోషిస్తానని ఆయన వ్యాఖ్యానించారు.

ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కూడా సుబ్రహ్మణ్యం అభిప్రాయంతో ఏకీభవించారు. ఆయన వారానికి 70 పని గంటలను సూచించారు. ఉచితాలతో పేదరికం తగ్గదని పారిశ్రామిక వేత్తలు సష్టించే ఉద్యోగాలతోనే పేదరికం పోతుందని ఇటీవల మరో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2040 నాటికి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలంటే భారతీయులు మరింత కష్టపడి పని చేయాలని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ ఖాన్ సలహా ఇచ్చారు. వారానికి 80 నుంచి 90 గంటల పాటు లక్ష్యసాధనకై కష్టపడి పనిచేయాల్సిందేనని చెప్పారు.

ఆ మధ్య కేరళకు చెందిన అన్నా సెబాస్టియన్ అనే యువ చార్టెడ్ అకౌంటెంట్ పూణేలో బహుళ జాతి కంపెనీలో చేరిన నాలుగు నెలలకే పని ఒత్తిడిని తట్టుకోలేక అనారోగ్యం పాలై చనిపోయింది. సదరు కంపెనీకి, కేంద్ర ప్రభుత్వానికి బాధితురాలి తల్లి లేఖ రాసింది. ఆ లేఖలో తన బిడ్డ మరణానికి పని ఒత్తిడి ఎలా కారణమో వివరించి, తమకు న్యాయం చేయాలని, మరెవరికీ ఈ పరిస్థితి ఎదురు కాకూడదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ ఘటన కార్పొరేట్ కంపెనీల్లో ఉన్న పని ఒత్తిడి గురించి తీవ్ర చర్చకు కారణమైంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఓ ఫైనాన్స్ కంపెనీలో పని చేసే తరుణ్ సేన అనే వ్యక్తి 45 రోజులు పాటు విశ్రాంతి తీసుకోకుండా పనిచేసి మానసికంగా అలసిపోయాడు. చివరకు తనకు ఇచ్చిన టార్గెట్ వత్తిడిని భరించలేక బలవర్మరణానికి పాల్పడ్డాడు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు పనిగంటల గురించి, పని వాతావరణం గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. అసలు ఉద్యోగులు ఇన్నేసి గంటలు పనిచేయగలరా? బలవంతంగా పనిచేయించడం తప్పనిసరా? అసలు చట్టాలు ఏం చెబుతున్నాయి అనే విషయాలను పరిశీలిస్తే....

ఫ్యాక్టరీస్ చట్టం 1948 ప్రకారం రోజువారి పనిగంటలు గరిష్టంగా 9 గంటలు, వారంలో పని గంటలు గరిష్టంగా 48 గంటలు, ప్రతి ఐదు గంటలకు అరగంట విరామం ఖచ్చితంగా తీసుకోవాలి. ఓవర్ టైం అయితే దీనికి ఆదనంగా చెల్లింపులు ఉండాలి. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం ప్రకారం రోజువారి పనిగంటలు ఎనిమిది నుంచి పది గంటలు, వారంలో 48 గంటలకు పరిమితం. ఓటితో కలిపి 50 నుంచి 60 గంటలకు లోబడి ఉండాలి. ఫ్యాక్టరీస్ చట్టం తరహా లోనే తప్పనిసరిగా విరామం ప్రతి ఐదు గంటలకు ఒకసారి ఇవ్వాలి... ఇది ప్రస్తుత చట్టం కాగా లేబర్ కోడ్ ల పేరుతో పై చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చివేసింది.మారిన చట్టాల ప్రకారం, లేబర్ కోడ్ రోజువారి పనిగంటలు 12 గంటల వరకూ ఉండొచ్చని చెబుతున్నది. వారంలో పనిగంటలు 48 గంటలు అంటున్నది. ఒక త్రైమాసికంలో ఓవర్ టైం 125 గంటల వరకు ఉండొచ్చని లేబర్ కోడ్ లలో పేర్కొన్నారు.

రోజుకు 8 గంటల పని మాత్రమేనని చట్టాలు చెబుతున్నా , యాజమాన్యాలు లెక్కచేయకుండా 12 నుంచి 15 గంటలు పని చేయిస్తున్నారు. రోజుకు 12 గంటలు పనిచేయించవచ్చని చట్టమే చెబితే యాజమాన్యాలు మరింత రెచ్చిపోయి కార్మికులను దోపిడీ చేస్తారనేది నిర్వివాదం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వందేళ్ల కిందట కార్మిక వర్గం ఎదుర్కొన్న పరిస్థితులను తిరిగి పునరావతం చేస్తున్నది. లేబర్ కోడ్ లలో ఉన్న సారాంశం ఇదే. పని గంటల పెంపును, లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.పనిగంటలు పెంచడం వల్ల కార్మికుల సమర్థత, నాణ్యత దెబ్బతింటాయని, దేహానికి విశ్రాంతి తప్పనిసరి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ వ్యాఖ్యానించారు.

ఎన్ని గంటలు పనిచేశామన్న దానిపై కాకుండా ఎంత నాణ్యతతో పనిచేశామన్న దానిపైనే ఉత్పాదకత ఆధారపడి ఉంటుందని ఆమె అన్నారు. మనం ఎప్పుడు అలసిపోతామనేది మన శరీరం చెబుతుందని, అలసి పోయినప్పుడు విశ్రాంతి తప్పనిసరి అని ఆమె అన్నారు. కోవిడ్ అనేక గుణపాఠాలు నేర్పించినా పాలకులలో మార్పు రాకపోవడం విచారకరమని అన్నారు. పని గంటల పెంపుకు తాను వ్యతిరేకమని ఆమె ప్రకటించారు. ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ తన అభిప్రాయాలు వెల్లడి చేస్తూ ఒక పథకం ప్రకారం ప్రపంచంలోని వివిధ దేశాల్లో పనిగంటల పెంపుకై తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని అందులో భారతదేశం కూడా ఒకటని అన్నారు. భారతదేశంలో పేదరికం పెరుగుతున్నదని, ఉపాధికి అవకాశం లేని పరిస్థితులు కల్పిస్తున్నారని విశ్లేషణ చేశారు. ఉచిత పథకాలు వద్దని సుప్రీంకోర్టు న్యాయమూర్తి నుంచి ప్రధానమంత్రి మోడీ వరకు పలు సందర్భాల్లో మాట్లాడుతున్నారని, ఉచితాలు తీసుకునే వారికి ఉపాధి కల్పించి, పనుల్లోకి దించి ఉచితాలు ఎత్తివేయమని చెప్పాల్సింది పోయి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సైతం ఉచితాలపై దాడి చేయడం ఏ రకంగా సమంజసమని ఆయన ప్రశ్నించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ భారత దేశంలో మంచి ఉద్యోగాలకు కొరత ఏర్పడిందని ఇటీవల చేసిన వ్యాఖ్యానాలను ఆయన గుర్తు చేస్తున్నారు.

దేశంలో అడుక్కునే స్థాయి కన్నా హీనంగా వేతనాలు చెల్లించే ఉద్యోగాలు ఉన్నాయని వాటి గురించి రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు పదేపదే మాట్లాడుతున్నారని అత్యున్నత చదువులు చదువుకొని చాలీ చాలని వేతనాలతో హీనమైన ఉద్యోగాలు చేపట్టడం ఏ రకమైన నీతి అని ప్రశ్నించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, పని గంటల పెంపు వంటి అంశాలు పరస్పర సంబంధం కలిగినవిగా ఆయన విశ్లేషించారు. పని గంటలు పెరగటం వల్ల 50 శాతం మంది నిరుద్యోగులవుతారు. ఉద్యోగాలు వచ్చే అవకాశాలు తగ్గడంతో వారికి నష్టం జరుగుతుంది. కోట్లాదిమందికి ఉద్యోగాలు తగ్గిపోవటం వల్ల కొనుగోలు శక్తి తగ్గుతుంది. ప్రజలకు ఆదాయం తగ్గటంతో సరుకులు అమ్ముడుపోక మాంద్యం నెలకొంటుంది. పరిశ్రమలు మూతపడతాయి. ప్రభుత్వం, అన్ని తరగతుల వారు నష్టపోతారు. బడా పెట్టుబడిదారులు మాత్రమే లాభ పడతారు. సగం మందికి వేతనాలు చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో వారి లాభాలు పెరుగుతాయి....

వారానికి 90 గంటల పని వల్ల కార్మికులు, ఉద్యోగులు 10 సంవత్సరాల లోనే అశక్తులై రోగాల బారినపడి పని చేయలేని స్థితికి చేరుతారనేది నిపుణుల అభిప్రాయం. కార్మికుల సగటు జీవితకాలం 10 సంవత్సరాల పైగా తగ్గుతుంది. తమ లాభాలు మాత్రమే చూసుకునే వారు... దేశాభివద్ధిని, ప్రజల ఆరోగ్యాన్ని, ఉపాధిని దెబ్బతీసే వాదనలు చేస్తున్నారు. వీరిని దేశభక్తులని చేసే వాదనలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది.



కందారపు మురళి, సిఐటియు ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా తిరుపతి.
9490098840











చెమట...

అపరిచిత పదం కాదు
తొమ్మిది ఇంటు ముప్పై..
రెండు వందల డెబ్బై రోజులపాటు
శిశువును మోసి కన్న క్షణాల
నుదుటిపై కట్టిన
చెమట బిందువుల పుట్టను
నింగి ఒక నిప్పుల గొడుగు
నేల ఒక నిప్పుల తల్పం
సలసల మరిగే నల్లని తారు
రహదారుల నిర్మాణంలో
ప్రవహించే చెమట కాలువను
మబ్బుల కనులు విప్పి
సూర్య బాలుడు నిద్ర లేవక
మునుపే
పొలాల్లో రెక్కలు ముక్కలు
చేసికొన్న చెమట బొమ్మను
ఇటుక సిమెంటు మట్టి తట్టలు మోస్తూ
అపార్ట్‌మెంట్ల నిర్మాణంలో
ఒళ్ళంతా ధూళి మేఘం ధరించిన చెమట నదిని
ఛీ... ఈ ప్రపంచమెప్పుడూ
పురుషాహంకార భావజాలాల
కుళ్ళి కంపుకొట్టే మురికాల్వలవే
శ్రమదినాంతాన
అరచేతిలో ఎప్పుడూ విరిగిన రెక్కల పిట్ట
అసమానతల ఆడకూలీ డబ్బులపిట్ట
ఎగిరే ఎర్రజెండాల సుందర ప్రపంచంలో
మేడే నాడైనా
మా శ్రమకు తగిన ఫలితం దక్కుతుందా..

- మందరపు హైమవతి,
9441062732

ఒక క్రాంతి గీత

ఒక్కసారి ఆపి చూడండి,
ఈ మే డే బ్యానర్లు ఎంత మెరుస్తున్నాయో!
కానీ... ఆ బ్యానర్ల క్రింద
కూలీల చేతుల్లోని మచ్చలు
ఇంకా నిప్పుల్లా మండుతున్నాయి.
"8 గంటల పని, 8 గంటల విశ్రాంతి"
అనే నినాదాలు గాలిలో కరిగిపోయాయి,
ఇప్పుడు ఓవర్ టైమ్ అనే దెయ్యం
కార్మికుల ఊపిరితిత్తుల్లోకి
సిమెంట్ పోస్తోంది.
అంతర్జాతీయత ఎంత దూరం?
ఫ్యాక్టరీ గేట్లోనే అడ్డుకట్టుగా నిలిచిపోయింది,
ఒక్కో డాలర్ లాభానికి
ఒక్కో కార్మికుని జీవితం
స్ప్రెడ్‌షీట్లో నంబరుగా మారుతోంది.
యూనియన్ అంటేనే
పోలీసుస్టేషన్‌లో అరెస్ట్
ధర్నా చేస్తే ఎఫ్ఐఆర్
సమ్మె చేస్తే సస్పెన్షన్
పెన్షన్ కోసం అర్జీ దాఖలు చేస్తే
ఆర్థిక సంవత్సరం అంతా వేచి ఉండమని చెప్తారు.
కానీ... ఈ మే డే ఒక హెచ్చరిక:
"మేము మర్చిపోలేదు" అని
ఆ కర్మాగారం గోడలకు
రాత్రిళ్లు రక్తంతో రాస్తున్నాం.
మార్పు రావాలని ఉంది,
అది ఓటు పెట్టినా రావచ్చు,
లేదా రోడ్డుపై కూర్చున్నా రావచ్చు,
కానీ రాక తప్పదు ..
ఎందుకంటే...
మే డే అంటే ఒక రోజు కాదు,
అది ఒక శపథం ..
తరతరాల నుంచి.. తరతరాల వరకు!

- శాంతిశ్రీ











అంతర్దృష్టులు

ఒక సంకర్షణ.. ఒక సంఘర్షణ..
వేలవేల పరిశోధనా తపస్సులు
అభిజ్ఞానైపుణ్యాలలో
మానవ మేధ శిఖరమెక్కుతోంది
స్వీయ దిద్దుబాట్లు లేనిచోట
నియంత చూపుల డేగ దాడులు తప్పవు
మనిషిని అనంతంగా మెచ్చుకోవాలో
అసలు మనిషినే మరచిపోవాలో..
ఏదో నిగూఢ గవాక్షం తెరుచుకుంటుంది
పునఃప్రతిష్ఠిత అద్భుత కార్యం కావచ్చు
నిర్జీవ ప్రతిమలు మానవాళిని
మంత్రదర్పణం ముందు నిలుపుతాయి చూడు
ఏ ఐ బూమ్ నుండి మేలును వెతుక్కుంటున్న
మనిషి..
అస్తిత్వ ఆనవాళ్లను కోల్పోతూ
పునరావృత సమస్యల ఛేదనలో
చీకటి శరణాలయంలో నిలిచి దుఃఖించవచ్చు
నీ దైనందిన జీవితంలో భాగమై
సిరి..అలెక్సాలు నీకే పాఠం చెబుతాయి
స్వయం చాలకంగా నీ నుంచే సంగ్రహించి
అన్ని ఆటల్ని అదే ఆడేస్తుంది
నిస్తేజమై నువ్వు చూస్తూ వుండిపోవాలి
ఓ స్ఫురద్రూపీ ... ఓ విధాతా...
నీచే మలచబడ్డ కృత్రిమ మేధ
స్వేద బిందువులు తొడగదని చప్పట్లు కొట్టు
కళ్ళు తెరిచే కొత్త ప్రపంచంలోకి దూకు
బహుళ పొరల న్యూరాన్లు
చుట్టు ముడతాయి
పంట చేలల్లో వంటశాలల్లో బడిలో.. గుడిలో సమస్తం
అదే దర్శనమియ్యవచ్చు చూసుకో...

ప్రయోజనాలు అప్రయోజనాలు అన్నీ
కలగాపులగమై నిన్ను మింగేస్తాయి చూడు
ఒక్కటి బాగా గుర్తుపెట్టుకో మానవా..
నువ్వే క్రియేటర్...నువ్వే డిస్ట్రాయర్..!

డా. కటుకోఝ్వల రమేష్ 994908332

కాష్టంలో ఆజ్యం

మతం చిచ్చు రగిలింది మానవత్వాన్ని తగలబెట్టింది.
ఇది స్వార్థశక్తులు ఆడే వికత క్రీడ
సంకుచిత భావాల నీడ
మత్యు దేవత ఆడే విలయ తాండవ హేల
ఎప్పటి నుంచో రాజకీయం అంటే డబ్బుల చెట్టు
కులం, మతం, అధికార పీఠాన్ని ఎక్కి
తొక్కడానికి ఉండే హక్కు
ఫలితం సామాన్య ప్రజ సంక్షేమం ప్రశ్నార్థకం
కుళ్ళు, కుతంత్ర చక్రాల జనజీవనం నలిగిపోతోంది
అమాయకుల ఆర్తనాదాలు తెలియకుండానే
వినసొంపైన సంగీతంగా మారిపోయాయి.
ఎంత నీచుడైన అందలం ఎక్కితే
గొప్పవాడు అయిపోతాడా?
ధన దాహం, అధికార దాహం కలిసి చేసే
లయ విన్యాసాలు చూడలేక సమాజం సిగ్గుపడుతోంది.
మతం అనే ముసుగులో జరిగే
దారుణాలను ఎండగట్టే వారు లేరా?
కులమతాల పేరుతో ఆడే ఆటలో
బడుగు వర్గాల కష్టాలకు ఆజ్యం పోసి పండగ చేసుకునే
దుష్టశక్తుల అంతం ఎప్పుడు?
మనకి స్వాతంత్ర్యం నిజంగానే వచ్చిందా?
వ్యాపారంతో సంబంధంలేని రాజకీయం
స్వార్థానికి ఉపయోగించలేని మతం ఉన్న దేశమే
నా దేశం కావాలని ఎదురుచూస్తున్నా...
అసలే నా దేశం ఎన్నో గొడ్డలి వేటులు తిన్న చెట్టులా
కూలబడి తగలబడుతోంది
నీ స్వార్థం కోసం ఆ కాష్టంలో
ఆజ్యం పోయకు ఓ మనిషీ...!
తిరగబడు మతోన్మాదంపై,
స్వార్థంపై తిరుగుబాటు జెండానెగరేయ్

- సావిత్రి ప్రసాద్ గునుపూడి

ఎస్‌కెఎస్ గార్డెన్ ఆఫ్ ఈడెన్‌లో అన్నీ వసతులు

➢ తుడా అప్రూవల్ హౌసింగ్ లేఅవుట్ ➢ తక్కువ ధరకే 50 అంకణాలు ➢ ప్రాజెక్టు డెవలపర్ పోలేపల్లి సురేంద్ర రాజు



ప్రజాశక్తి- ఏర్పేడు: ఎస్ కే ఎస్ గార్డెన్ ఆఫ్ ఇడెన్ (తుడా అప్రూవల్) రెసిడెన్షియల్ హౌసింగ్ లే అవుట్ వెంచర్‌ని భారీ నిర్మాణంలో ప్రాజెక్టు డెవలపర్ పోలేపల్లి సురేంద్రరాజు (సెల్ నెంబర్. 9652405504) తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం ఫస్ట్ టైం అండ్ ఎక్స్పీరియన్స్ ఇన్వెస్టర్ కి అనుగుణంగా అన్ని రకాల మౌలిక వసతులు ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టారు.

➢ ఈ రెసిడెన్షియల్ వెంచర్ తిరుపతి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (ఐజర్) సంస్థ నుండి శ్రీకాళహస్తి కి వెళ్లే మార్గంలో ఐదు నిమిషాల ప్రయాణం.

➢ ఈ వెంచర్‌లో అతి తక్కువ ధరకే 50 అంకణాలు ఇవ్వబడును.

➢ ప్రత్యేకించి 40 అడుగుల విస్తీర్ణంతో తారు రోడ్లను, వెంచర్ చుట్టూ పూర్తిగా ప్రహరీ నిర్మాణం

➢ ఎలక్ట్రిఫికేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, ఓపెన్ డ్రైనేజ్, ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టారు.

➢ ఫ్లాట్స్ కొన్న ఇన్వర్టర్ కి డైరెక్ట్‌గా ఓనర్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు.

➢ నిర్మాణాలు మొత్తం పూర్తి కావడం వల్ల ప్లాట్లు కొనుగోలు చేసిన వెంటనే గృహ నిర్మాణాలు చేపట్టవచ్చు.

➢ ముఖ్యంగా 100 అడుగులు రోడ్ల మాస్టర్ ప్లాన్ తో ప్రభుత్వం ఐజర్ నుండి శ్రీకాళహస్తికి, ఎస్ కే ఎస్ గార్డెన్ ఆఫ్ హిడెన్ వెంచర్ ఏరియా నుండే పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిలో కోకో కోల బేవరేజెస్ లిమిటెడ్ ప్రైవేట్ కంపెనీ వద్ద రోడ్లు కలిసే విధంగా నిర్మాణాలు చేపట్టడానికి మాస్టర్ ప్లాన్ రెడీ అయింది.

➢ ప్రాజెక్టు డెవలపర్ పోలేపల్లి సురేంద్ర రాజు అత్యాధునిక, అన్ని రకాల మౌలిక వసతులతో తుడా

➢ అప్రూవల్ మెమో ప్రకారం ఎస్ కే ఎస్ గార్డెన్ ఆఫ్ ఇడెన్ వెంచర్ని బహు సుందరంగా నిర్మించారు.

➢ వెంచర్ నిర్మాణాలు మాత్రమే కాకుండా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ కూడా చేపట్టడం ఆయన ప్రత్యేకం.



ప్రాజెక్టు డెవలపర్ పోలేపల్లి సురేంద్ర రాజు





➢ ప్రాజెక్టు డెవలపర్ పోలేపల్లి సురేంద్ర రాజు ను సంప్రదించాలంటే సెల్ ఫోన్ నెంబర్. 9652405504.

ప్రాజెక్ట్ ఫీచర్స్ :

➢ గ్రాండ్ ఎంట్రెన్స్ ఆర్చ్
➢ కాంపౌండ్ వాల్
➢ ఎలక్ట్రిఫికేషన్
➢ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం
➢ 40 ఫీట్స్ తారు రోడ్డు
➢ ఓపెన్ డ్రైనేజ్
➢ అవెన్యూ ప్లాంటేషన్ మొదలగు రెసిడెన్సిలకు సంబంధించిన నిర్మాణాలను ప్రాజెక్టు డెవలపర్ పోలేపల్లి సురేంద్ర రాజు ఆధునికరించారు.

ఎస్ కె ఎస్ గార్డెన్ ఆఫ్ ఇడెన్ కనెక్టివిటీ :

➢ తిరుపతి విమానాశ్రయం నుండి 20 నిమిషాలు
➢ తిరుపతి రైల్వే స్టేషన్ నుండి 40 నిమిషాలు
➢ రేణిగుంట రైల్వే స్టేషన్ నుండి 30 నిమిషాలు
➢ శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ నుండి 15 నిమిషాలు
➢ ఐజర్ నుండి 5 నిమిషాలు
➢ ఐఐటీ నుండి 6-7 నిమిషాలు
➢ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ నుండి 20 నిమిషాలు
➢ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అండ్ రెసిడెన్షియల్ వెంచర్ ప్రాజెక్టు డెవలపర్ పోలేపల్లి సురేంద్ర రాజు : సెల్ ఫోన్ నెంబర్ :9652405504

ఆటలకు ఆటవిడుపు!

- తుప్పు పట్టిన పరికరాలు
- దారాలతో తాత్కాలిక ముడులు
- మున్సిపల్ పార్కులో అరకొర సౌకర్యాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: స్థానిక మున్సిపల్ పార్కులో అరకొర సౌకర్యాలు కారణంగా పిల్లల ఆటలకు ఆటవిడుపు లభించింది. పరికరాలు పూర్తిగా తుప్పు పట్టడంతో దారాలతో ముడులు వేశారు. దీంతో పిల్లలు ఆటలకు దూరం కావాల్సిన పరిస్థితి వచ్చింది. ఆట వస్తువులతో ఆదమరిచి ఆడితే పుత్తూరు కట్టు కట్టుకోవాల్సిన దుస్థితి ఎదురైంది.

ఆటలు ఆడి స్నేహితులతో తల్లిదండ్రులు బంధువులతో గడిపితే మానసిక ఉల్లాసం ఉంటుందని సమాజంలో నానుడి.. గతంలో అయితే వ్యవసాయ పొలంలోనూ ఇంటి దగ్గర ఊరు బయట చిన్న పిల్లలు విద్యార్థులు స్నేహితులతో కలిసి ఆటలు ఆడుకుంటూ పని ఒత్తిడి నుంచి బయట పడేవారు. గతలో ఆ విధంగా ఉండేది ప్రస్తుతం ఇవి అన్ని పోయి కనుమరుగయ్యాయి. వీటి స్థానంలో మున్సిపల్ పార్కులు వెలిశాయి. ఇవి పిల్లల్లో విద్యార్థుల్లో మానసిక ఆత్మీయ ధైర్యం పెంచేందుకు ఏర్పాటు చేశారని అధికారులు పేర్కొంటున్నారు. ఈ అలవాటుకు పిల్లలు, యువకులు దూరమవుతున్నారని పట్టణ వాసులు ఆవేదన చెందుతున్నారు. ఇందుకు సంబంధించి స్థానికులు 'ప్రజాశక్తి'కి పలు సమస్యలు చెప్పారు. పుత్తూరు మున్సిపాలిటీ పరిధి లోనే ఎంపీడీవో కార్యాలయం సమీపంలో మున్సిపాల్టీ స్థానికులు ఆటలు ఆడుకునేందుకు స్థానికులు ఉదయం, సాయంత్రం, ఖాళీగా ఉన్న సమయంలో యోగా చేసి అందుకు పార్కు అభివృద్ధి చేశారు. ఇది తుడా పార్కు నిధులతో అభివృద్ధి చేశారు. ఇందులో కొంత భాగం పది సంవత్సరాల లోపు పిల్లలు ఆడుకునేందుకు అమర్చిన వివిధ రకాల ఆటలు, పరికరాలు పూర్తిగా తుప్పు పట్టి పోయాయి. వాటికి మున్సిపాల్టీ సిబ్బంది దారాలతో కట్లు కట్టారు ఎవరైనా తెలియని వారు అటు పరికరాలపై ఆటలు ఆడుకుందామని పైకి ఎక్కితే ఎముకలు విరిగి పుత్తూరు కట్టుకుని బయటకు రావాల్సిందేనని స్థానికులు చెబుతున్నారు. పార్కుకు వెళ్లిన తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ మున్సిపాల్టీలో వున్న 27 వార్డులు వారు ఇక్కడికి వచ్చి ఖాళీ సమయంలో యోగా చేసుకుంటారు. ఆడుకునే సమయంలో చాలా జాగ్రత్త అవసరం అని స్థానికులు చెబుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



ఉయ్యాలలను పొట్టి దారాలతో ముడివేసిన దృశ్యం



ఉయ్యాల తొట్టె పూర్తిగా తొలగిపోయిన దృశ్యం

పిల్లలు ప్రమాద బారిన పడకుండా చూడాలి

పుత్తూరు మున్సిపాల్టీలో ఆడుకునే వస్తువులు వారికి ఎంతో సంతోషం కలిగిస్తున్నాయి. ఆడుకునే పరికరాలు చూస్తే వారి మనసు ఆటల వైపు వెళుతోంది. ఆట పరికరాలు బాగాలేవు.. విరిగిపోయిన వాటికి మరమ్మతులు చేయాలి. పిల్లలను ప్రమాదం నుంచి కాపాడాలి. వారికి దెబ్బలు తగలకుండా చూడాలి.

- చిరంజీవి, విశ్రాంతి ఉద్యోగి.

కొత్త వాటిని అమర్చండి

పిల్లలు ఆడుకునే పరికరాలు మొత్తం పాడైపోయాయి. వీటిని తొలగించి ఆ స్థానంలో నూతనంగా ఉన్న కొత్తగా మార్కెట్లోకి వచ్చిన ఆట పరికరాలు అమర్చి పిల్లలకు పరిచయం చేయాలి..

- మునెయ్య, ఎస్‌బిఐ కాలనీ, పుత్తూరు మున్సిపాలిటీ.



విరిగిపోయిన పిల్లల జారుడు బండ

ప్రకృతి ఒడిలో.. సొంతింటి కల..!



ప్రజాశక్తి -తిరుపతి సిటి

సొంతింటి కల సాకారం ప్రకృతి బిల్డర్స్ అండ్ డెవలపర్స్‌తోనే సాధ్యమని ఆ సంస్థ డైరెక్టర్, మార్కెటింగ్ కె.శ్రీనివాసులు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో తిరుపతి కార్పొరేషన్ సమీపంలో నలంద నగర్, విద్యానగర్ కాలనీ తుమ్మలగుంట దగ్గర ఏర్పాటు చేసిన ప్రకతి డెవలపర్స్ కార్యాలయంలో ఆయన 'ప్రజాశక్తి' తో మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో అన్నిరకాల వసతులతో తిరుపతి సమీపంలో అందరికీ అందుబాటు ధరలో మెజిస్టిక్ పేరుతో 'షాంగ్రిల' విశాల ప్రదేశంలో అద్భుతమైన ముఖద్వారంతో కొత్త అపార్టుమెంట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. మల్టీపర్పస్ హాల్, చిన్నారులకు ఆకట్టుకునే ఆటస్థలం, సూపర్‌మార్కెట్, క్లబ్‌హౌస్, రిసిప్షన్, సిసి కెమెరాల పర్యవేక్షణ గదులు, ఇండోర్ గేమ్స్, యోగా హాల్, బ్యాంకెట్ ఇండోర్, అవుట్ డోర్ ఏరియా, పార్టీ హాలు, మెయింటెనెన్స్ రూమ్, కారు వాస్ ప్రాంతం, డ్రైవర్లకు ప్రత్యేకమైన గదులు, బాస్కెట్‌బాల్, బాడ్మింటన్ కోర్టు, క్రికెట్ నెట్స్, మల్టీ స్లీపింగ్ ఏరియా, స్విమ్మింగ్ పూల్ విత్ డెక్, అవుట్‌డోర్ జిమ్, అబ్బురపరిచే పార్కులతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. తిరుపతిలో మెరుగైన జీవన శైలికి అనువుగా కొత్త విధానాలతో రూపొందిస్తామన్నారు. నగరం నడిబొడ్డున ఇటు రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు అతి సమీపంలో ఉండటంతో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా అత్యాధునిక సౌకర్యాలతో రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. కార్పొరేట్ తరహాలో అందరూ కోరుకునే విధంగా అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. 100 శాతం వాస్తు ప్రకారం ప్రశాంత జీవితాన్ని గడపడానికి సువిశాలమైన ప్రదేశాన్ని ఎంచుకుని నిర్మించామని తెలిపారు. 6 ఎకరాల్లో 5 బ్లాకులు, 8 ఫ్లోర్లలో 464 ఫ్లాట్స్ నిర్మించామన్నారు. కొత్త ల్యాండ్ మార్క్ ఇన్ క్లబ్ హౌస్ , అమ్యూనిటీస్ వరల్డ్ క్లాసు, అమ్యూనిటీస్ 2 బెడ్ రూమ్, ఫోర్ బెడ్ రూమ్, డూప్లెక్స్, త్రిబుల్ బెడ్ రూమ్ కి బుకింగ్ ప్రారంభించామని, నగర ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని జీవితాన్ని సుఖమయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బుకింగ్ కోసం సెల్ నెంబర్లు 9246664488 సంప్రదించాలని కోరారు.



ఆనాటి నుంచి ...ఈనాటి వరకూ..!

'వీర నారాయణ' స్ఫూర్తితో...



ప్రజాశక్తి-తిరుపతి సిటి

వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి తోటి వారికి సహాయ పడాలనే ఉద్దేశంతో, పది మందికి ఉపాధి కల్పిస్తూ, తాను ఎదుగేందుకు సిబార్ కంపెనీని స్థాపించి, అక్కడ పని చేసేవారికి అండగా ఉంటూ కార్మిక పక్షపాతిగా పి.వీర నారాయణ నిలిచారని ఆ కంపెనీ యాజమానులు మదు ప్రతాప్, రవిచంద్ర తెలిపారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్దనున్న సిబార్ కంపెనీ ప్రాంగణంలో వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ పైదాపురం మండలం, తుమ్మలతలుపూరు గ్రామంలో సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన తమతండ్రి వీర నారాయణ బిటెక్ పూర్తి చేసి, ఉన్నత చదువులు చదువుకుని, తాను జన్మించిన నేలకు ఏదైన చేయాలని తలిచారన్నారు. ఓ మారుమూల గ్రామంలో పుట్టిన తాను స్వంతంగా వ్యాపారం చేసి, యువతకు ఉపాధి కల్పించాలని బావించారు. మెపెడ్స్ సుయేగాలో కొన్ని రోజులు పని చేసి, ఆ అనుభవంతో సొంతంగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని బావించారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో 1983, ఫిబ్రవరి 19వ తేది తిరుపతి–రేణిగుంట రోడ్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సిబార్ ఆటో పార్ట్స్ లిమిటెడ్‌ను స్థాపించారని తెలిపారు. ఆరుగురు సిబ్బందితో ప్రారంభించిన ఈ కంపెనీ 350 నుంచి 400 మందికి ఉపాధి కల్పించిన ఘనత ఉందన్నారు. తన వద్ద పని చేసే కార్మికులతో కలిసిపోతూ, వారి సమస్యలను ఎప్పటి కప్పడు పరిష్కరిస్తూ, ఏ ఆపద వచ్చిన తాను ఉన్నాననే భరోసా ఇవ్వడంతో ఆయన వద్ద పని చేసేందుకు ఎక్కువ మంది మక్కువ చూపారని పేర్కొన్నారు. కార్మికుల సహకారంతో ఆయన వ్యాపార రంగాన్ని విస్తృత పరిచారని, చెన్నయ్, ఔరంగాబాదు, బెంగుళూరు, ఒరిస్సా వంటి ప్రాంతాలకు తన ఉత్పత్తులను సరఫరా చేసేవారన్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పోకుండా, నమ్మకానికి మరో పేరుగా నిలిచారని కొనియాడారు. చుట్టుపక్కల గ్రామాలైన శెట్టిపల్లి, వెంకటాపురం, మిట్టగాంధీపురం, రేణిగుంట, ఎర్రమరెడ్డిపాళెం, తూకివాకం, వినాయకనగర్, పన్నీరు కాల్వ తదితర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులతో మంచి పరిచయలు గల్గి, అందరికి సుపరిచితుడైన ఆయన 2023, మే 22వ తేదిన ఆకస్మిక మరణం చెందడం బాధాకరమన్నారు. ఆయన ఆశయ సాధనకు, కంపెనీ అభివృద్ధికి, కార్మికులకు భరోసా కల్పించేందుకు తమ సాయశక్తుల ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. మేడే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

అభ్యుదయ కవితా పతాక శ్రీ శ్రీ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

సమాజంలోని అసమానతలపై తన రచనలతో అభ్యుదయాన్ని ఆకాంక్షిస్తూ, శ్రామిక జీవన సౌందర్యాన్ని ఎలుగెత్తి చాటిన కవి శ్రీరంగం శ్రీనివాసరావు అని వక్తలు కొనియాడారు. బుధవారం తిరుపతి నగరంలోని వేమన విజ్ఞాన కేంద్రం, అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ శ్రీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిబాలోత్సవం అధ్యక్షులు నడ్డి నారాయణ అధ్యక్షతన శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన రచనలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం ప్రధానకార్యదర్శి మల్లారపు నాగార్జున, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, తిరుపతి జిల్లా రచయితల సంఘం కార్యదర్శులు మన్నవ గంగాధర ప్రసాద్, తోట వెంకటేశ్వర్లు, పేరూరు బాలసుబ్రమణ్యం, టెంకాయల దామోదరం, ప్రసాద్, సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ ఓ.వెంకటరమణ, బిర్లా నాయుడు,వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు వి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


శ్రీశ్రీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న పురప్రముఖులు



స్వేచ్ఛా వాయువు లెక్కడ ?

కన్నీటి దారలు ప్రవహిస్తున్నాయి..
కష్టాల కడలి నా గుండెల నుండి ఉప్పొంగి..
నా కనుల కుటీరంలో ఇమడలేక..
బాహ్య ప్రపంచాన ప్రవహిస్తున్నప్పుడు..
నా దేహాన్ని తాకిన ఆ వెచ్చని స్పర్శ..
గత కష్టాలని గుర్తు చేస్తుంటే..
స్వేచ్ఛా వాయువు లొచ్చే దెప్పుడని..?

పరి "శ్రమలలో" పరి పరి విధాలుగా..
శ్రమతో పలకరించే ఈ కార్మికుని రక్తపు చెమటలు..
బాధలు బాధ్యతలతో ఉబ్బి తబ్బిబై పోతూ..
స్వేచ్ఛా వాయువులకు సేద తీరేదెప్పుడని.. ?

ఎప్పుడూ బానిసత్వంతో బతికే జీవితం..
స్వేచ్ఛా బావుటాని ఎగరవేసేదెప్పుడని..?

అమ్మ లాలన నుండి..
నాన్న పాలన నుండి.. నేర్చుకున్న భవిత పాఠాల నుండి..
సాగుతున్న కాలగమనంలో ఎదురైన పరిస్థితులకు..
తల ఒంచక నిరంతరం..
కష్టించే ఓ పాత్రధారీ..
నేనంటూ నిర్మించుకున్న కలల సౌధాన..
స్వేచ్ఛా వాయువులు వీచేదెప్పుడని..?
ఎగసి పడుతున్న కడలి కెరటాలు సేద తీరేదెప్పుడని..?
తడి ఆరిన పెదాలు.. దాహార్తితో ఎండిపోతున్న కంఠాన..
స్వేచ్ఛా గీతికలు పాడే దెప్పుడని..?

- సినీ గేయ రచయిత
గేదెల మల్లేశ్వరరావు
సెల్ : 73308 45675

ఆకలి

ఆకలి నిప్పుకు రేగిన పొగలే
అన్నిటి వెనక ఆకలి సెగలే
తరతరాల నుండి తరగని నిధులే
దాచి పెట్టినది.. ఆకలి దిగులే
ఉద్యోగమని ఏది చేసినా
ఉద్వేగం మాత్రం ఆకలే
ఉన్నది ఊడ్చుకు పోయినప్పుడూ
వినిపించే చప్పుడు మాత్రం ఆకలి
స్మరించక్కరలేని నామం ఆకలి
ప్రతి పనిలో ప్రేరణ ఆకలి
కోటి విద్యలు నేర్పింది ఆకలే
పెడతోవ పట్టిస్తుంది ఆ'కలే'
ఒకరికి కీర్తిపై ఆకలి
మరొకరికి కాంతపై ఆకలి
కోరికలు వేరైనా
కనిపించని పిశాచి ఆకలి
ఆకలి తీర్చే ఆహారం
అందరికీ లభ్యం కావాలి
ఆలోచనల ప్రవాహం
మేలు వైపునకే నడిపించాలి
ఆకలి బాధలు తీరాలంటే
నలుగురికీ సహాయ పడాలి
గురజాడ బాటలో నడవాలి
నాకోసం, దేశం కోసం నేనే కష్ట పడాలి!

- నీలం కృష్ణమూర్తి,
63039 99199

'త్రివేణి' స్టీల్...నాణ్యతకు చిరునామా..!




ప్రజాశక్తి-తిరుపతి సిటీ

ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఉక్కు సంకల్పం అవసరం. ఎన్నో ఆటుపోటులతో జీవన ప్రయాణం సాగుతుంది. ప్రతి మనిషికి సొంతింటి కల ఒక లక్ష్యం. తనకు ఉన్నంతలో నచ్చిన విధంగా నివాసాన్ని ఏర్పరుచుకోవడమే ధ్యేయం. అలాంటి ఆశావాహులకు త్రివేణి ఐరన్ అండ్ స్టీల్ డీలర్స్ వారు నాణ్యమైన, నమ్మకమైన స్టీల్స్, సిమెంట్, ఐరన్ అందిస్తున్నట్లు ఆ షోరూమ్ నిర్వహకులు త్రివేణికుమార్ తెలిపారు. బిటెక్ ఇంజనీరింగ్ చేసిన ఆయన తండ్రి వారసత్వంతో వ్యాపారంలోకి ప్రవేశించి, పేరెన్నికగన్న వ్యాపార సంస్థగా నగరంలో నిలపడంలో ఎంతో సఫలీకతులయ్యారు పున్నా త్రివేణికుమార్. నేటి యువత ఉక్కు సంకల్పంతో లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని కాటన్ మిల్లు సమీపంలో ఉన్న త్రివేణి ఐరన్ స్టీల్ షోరూమ్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...

1978 నవంబరు 28న కేశవరావు, కోమలమ్మ దంపతులకు జన్మించాను. అమ్మనాన్నకు నాతో పాటు మరో ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాన్న స్వతహాగా వ్యవసాయం చేసుకుంటూనే రైస్ మిల్లు వ్యాపారం చేసేవారు. చిన్నప్పటి నుంచి తండ్రితో పాటు రైస్ మిల్లుకు, పొలానికి వెళ్లడంతో అటు వ్యవసాయం పట్ల, ఇటు వ్యాపారంలో అనుభవం వచ్చింది. ధర్మపురిలో బిటెక్ సివిల్స్ పూర్తి చేశాను. ఇంజనీరింగ్ వైపు వెళదామనుకునే సమయంలో సామాన్య, మధ్య తరగతి ప్రజలు సొంతింటి నిర్మాణం కోసం పడుతున్న ఆవేదన అర్ధమయింది. నిజమైన, నిఖార్సైన వస్తువులు వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంతో వ్యాపార రంగం వైపు అడుగులు వేశాను. 2004లో త్రివేణి కుమార్ స్టీల్ అండ్ సిమెంట్స్ను స్థాపించాను. అనతికాలంలోనే వినియోగదారుల మద్దతు దక్కింది. ఇప్పటికీ అనేక సంస్థలతో డీలర్షిప్ తీసుకున్నాను. మహాసిమెంట్, ఇండియన్ సిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్ డీలర్ గా ఉంటున్నాను. హైదరాబాదు, విశాఖపట్టణం స్టీల్స్, ఐరన్ సరసమైన ధరలకు అందించడంలో అందరికంటే ముందుంటున్నాను. మా వద్ద వెయిట్ వేరియేషన్ ఉండదు. సవాళ్లు చేసి మరి చెప్పగలం. మా వద్ద పరికరాలు కొన్న వినియోగదారులు మరోచోట వెయిట్ వేసుకుని తేడా. ఉందని చెప్పితే కచ్చితంగా వారు ఇచ్చిన అమౌంట్ను పూర్తిగా వాపస్ ఇస్తాం. నిజాయితీకి మారుపేరుగా వ్యాపారం చేస్తున్నాను. అదే వినియోగ దారులను నాకు దగ్గర చేసింది. వినియోగదారుల నమ్మకమే పెట్టుబడిగా వ్యాపార రంగంలో ముందుకు వెళుతున్నాను. ఎన్ని ఇబ్బందులు వచ్చినా నమ్మకాన్ని వమ్ము చేయను. నాణ్యతలో రాజీపడబోను. ప్రస్తుత తరుణంలో కూడా సరసమైన ధరలకు పరికరాలను అందిస్తున్నాం. మావద్ద జూవారి సిమెంట్, బిర్లా సిమెంట్, మహాసిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్, భారతీ సిమెంట్, హైదరాబాదు టిఎంటి, వైజాగ్ టిఎంటి, సైల్ టిఎంటి, తిరుమల టిఎంటి, జెఎస్ డబ్ల్యు టిఎంటి స్టీల్స్ లభిస్తాయని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తుల సరఫరాలో వినియోగదారుల మన్ననలను పొందిన తాము ఇటీవల పెయింటింగ్ రంగంలోకి అడుగెట్టామని, తమ వద్ద ప్రముఖ కంపెనీ బిర్ల ఓపస్ పెయింటింగ్స్ అన్ని రకాలు మా వద్ద అందుబాటులో ఉంటాయని, వినియోగదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9849188859 నెంబరును సంప్రదించాలని సూచించారు.

యువతకు నా విన్నపం

యువత నేటి విపత్కర పరిస్థితుల్లో భవిష్యత్ ప్రశ్నార్ధకమైన సందర్భంలో మనోధైర్యంతో చిన్న ఉద్యోగాలైనా చేస్తూ మంచి లక్ష్యాలను చేరుకోవాలి. నేడు చాలా శాతం యువత భవిష్యత్తును మరిచి చెడు వ్యసనాలకు మరలిపోవడం చాలా బాధ కలిగిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలు కోసం పడే కష్టాలను నాటి నుంచి నేటి వరకు చూస్తున్నా. కానీ నేడు తల్లిదండ్రులు కష్టాలను అర్థం చేసుకుని మసులుకోవడం అనేది చాలా తక్కువగా అనిపిస్తోంది. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, ఉద్యోగం రానంత మాత్రానా జీవితం అయి పోలేదు. మీ మెదడుకు పని పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు. ఆ దిశగా యువత ఆలోచించాలని పిలుపునిచ్చారు.

మేడే

ఈ రోజే ప్రపంచం అంతా
ఎర్ర జండాలతో ఎరుపెక్కిన వేళ
కార్మికులంతా ఒకటేనని
ఎలుగెత్తి చాటిన వేళ
కార్మికులంతా కలిస్తే
ఎరుపెక్కేనే ప్రపంచం
ఈ రోజులా ఎన్నికలప్పుడు కలిస్తే
ఈ రోజులా ఒక్కటై ఎలుగెత్తి చాటితే
కార్మికుడంటే ఏమిటో, కర్శకుడంటే ఏమిటో
తెలిసేది పెత్తందార్లకు,
అలా ఎలుగేత్తేది ఎప్పుడో , మన సత్తా
చాటేదేప్పుడో
రాజ్యాన్ని పాలించేదెప్పుడో,
ఈ రోజులా ప్రతి రోజు కలిసుండాలని
కార్మికులంతా
ఐక్యంతో వెలుగెత్తి చాటాలి
ఐకమత్యంతో దేనినైనా ఎదిరించి తీరాలి

జి.యం.పీటర్, గుడివాడ.








'కార్పొరేట్'కు ధీటుగా...

భువనేశ్వరి విద్యానికేతన్





ప్రజాశక్తి-తిరుపతి సిటి

కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా విద్యా బోధన భువనేశ్వరి విద్యానికేతన్‌లోనే సాధ్యమని కరస్పాండెంట్ అమిలినేని దివ్య చౌదరి పేర్కొన్నారు. ప్రశాంత్ నగర్, యోగిమల్లవరం శివాలయం ఎదురుగా. తిరుచానూరు, తిరుపతి (రూరల్)లోని పాఠశాల ఆవరణంలో ఆమెను కలిసిన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. స్కూలు ప్రత్యేకతలను వివరించారు.

తమ సంస్థ విద్యార్థులకు అత్యుత్తమ బోధనను అందిస్తూ అందరి మన్ననలూ పొందుతోందన్నారు. ఎందరినో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన ఘనత తమ పాఠశాల సొంతమని తెలిపారు. అధునాతన విద్యావిధానాలపై విద్యావేత్తలతో సెమినార్స్ నిర్వహిస్తూ అందరి భాగస్వామ్యంతో అద్భుత విజయాలు సాధిస్తున్నామన్నారు. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సమాజం గర్వపడేలా వారిని తీర్చిదిద్దే బాధ్యత తమదే నని హామీ ఇచ్చారు. ఎస్ఎస్‌సి 2025 ఫలితాల్లో తమ విద్యార్థులు డి.కిషోర్ 577, కె.గోపిక 563, టి.శశాంక్ 563, ఎం.పవన్ 557, కె.వెన్నెల 554, బి.జోషన్‌రెడ్డి 547, డి.భవాని శంకర్ 532, వి.ధరణిధర్ 529, ఎం.గోకుల్‌సాయి 527, కె.నందకిసోర్ 523, టి.డిల్లీసాయి 511, ఎ.భావ్య 511 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించి స్కూల్ టాపర్లగా నిలిచారని తెలిపారు.

పట్టుదల, ఉపాధ్యాయుల రాజీలేని నిరతంర కృషి పాఠశాల విజయ రహస్యాలుగా అభివర్ణించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తమ సంస్థకు మూలస్తంభాలుగా నిలిచి పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడడమే తమ లక్ష్యమన్నారు. రెసిడెన్షియల్ తరహాలో విద్యాబోధన, వీక్లీ, మంత్లీ టెస్టులు నిర్వహించి, విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడం ద్వారా తమ విద్యార్థులు అత్యధిక మార్కులు తెచ్చుకోవడంలో సునాయాసంగా విజయవంతం అవుతున్నట్లు తెలిపారు. పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను తక్కువ ఫీజుకు అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ భువనేశ్వరి విద్యానికేతన్ హైస్కూల్ అని పేర్కొన్నారు. అడ్మిషన్‌లు జరుగుతున్నాయి, విద్యా సంస్థ విజయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, సంస్థ శ్రేయోభిలాషుల సలహాలు, సహకారం ఎన్నటికీ మరువలేనివన్నారు. పాఠశాల చైర్మన్ అమిలినేని మధు ప్రోత్సహం, సహాయ సహకారాలు మరువలేనివన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆశీస్సులే అండగా మరెన్నో విజయాలు అందుకునేందుకు 2024-25 విద్యాసంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్లు కరస్పాండెంట్ అమిలినేని దివ్య చౌదరి కరస్పాండెంట్ తెలిపారు. వివరాలకు 0877-2238725, 95533 71717 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు.....

- అందమైన, ఆహ్లాదకరమైన, శబ్దకాలుష్యం లేని వాతావరణంలో పాఠశాల ఏర్పాటు.
- చక్కటి గాలి, వెలుతురుతో కూడిన విశాలమైన తరగతి గదులు.
- విశాలమైన ఆటస్థలం.
- చదువులో వెనుక బడిన విద్యార్థులపైన ప్రత్యేక మైన వ్యక్తిగత శ్రద్ధ చూపడం
- ఐఐటి, నీట్ తరహాలో 6 నుంచి 8వ తరగతుల వరకు విద్యాబోధన.
- ఐఈవో-ఐఎంవో-ఎన్ఎస్‌వో లాంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం.
- అపారమైన అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చే విద్యాబోధన.
- జాతీయ విద్యావిధానాన్ని విద్యార్థులకు అందించడం.
- ఫీల్డ్ టిప్స్, ప్రయోగశాల, లైబ్రరీ, సైన్స్ ఫెయిర్స్.
- అందమైన చేతి వ్రాత మొదలగు వాటిపైన పిల్లలకు అవగాహన కల్పించడం.
- విద్యార్థులలో ఎల్ఎస్ఆర్‌డబ్ల్యు నైపుణ్యాన్ని, రీజనింగ్ నైపుణ్యాన్ని అభివద్ధి చెయ్యడం.
- యోగ, మెడిటేషన్, పుట్ బాల్ గేమ్స్ జోనల్, జిల్లాస్థాయి ఆటల పోటీలలో శిక్షణ ఇవ్వడం.
- స్పోకెన్ ఇంగ్లీష్ పైన ప్రత్యేక శ్రద్ధ.
- 6 నుండి 10వ తరగతి వరకు డిజిటల్ తరగతి గదులు.
- ప్రతి టర్మ్ కు ఒక సారి పిటిఎం మీటింగు ను జరిపి విద్యార్థి యొక్క విద్యా ప్రమాణాలను తల్లిదండ్రులకు తెలియ పరచుట.
- గ్రామర్, క్విజ్, జికె. కంప్యూటర్స్, దక్షిణ బారత హిందీ పరీక్షలు మొదలైన వాటిపై ప్రత్యేక శిక్షణ.
- సైన్స్ ల్యాబ్ సౌకర్యము.
- అధునాతన సాంకేతిక బోధనా పద్ధతులు.
- భాషపై పట్టుకోసం బాస్‌ప్రోగ్రామ్.

వివక్షపై జాషువా గళం



కవులు కవిత్వం వెంట నడుస్తారు. కానీ కవిత్వం మహాకవుల వెంట నడుస్తుంది. కవులు అంతటా ఉంటారు. మహాకవులు అరుదుగా ఉంటారు. మహా కవుల కవిత్వం ఆపాత మధురమై, అనుభూతి సిద్ధమై, అవ్యక్త ఆనందాన్ని పాఠకులకు అందిస్తుంది. అంతేకాకుండా స్ఫూర్తిదాయకమై ఉంటుంది. తన కలం బలంతో కులాన్ని కూకటివేళ్ళతో పెకలించడానికి ప్రయత్నించిన జాషువా నిస్పందేహంగా మహాకవి. కఠినమైన జీవితం, కఠోరమైన సాధన, కవితా వధూటి వరించి ప్రసాదించిన సహజమైన ప్రజ్ఞ కలగలసింది జాషువా కవిత్వం.

మనిషి సృష్టించిన మహాపరాధం మతం. మతం చేసిన మరొక అపరాధం కులం. వీటి మధ్య నలిగి, రాటు దేలిన కలం జాషువాది. జాషువా కవిత్వం ఆయన జీవించిన సమాజానికి ప్రతినిధి. తాను ఎదుర్కొన్న వివక్ష, అవమానాలు, ఆకలి బాధలే ఆయన కవిత్వానికి నిజమైన ప్రేరణ. తన కవిత్వానికి నిజమైన ప్రేరణను, నేపథ్యాన్ని గురించి చెబుతూ "నాకు గురువులు ఇద్దరు. పేదరికం, కుల మత భేదం. ఒకటి సహనాన్ని నేర్పితే రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచింది" అనడంలోనే జాషువా కవితా వ్యక్తిత్వం మనకు స్పష్టమవుతుంది.

జాషువా స్వప్న జగత్తులో విహరించిన కవి కాదు. వాస్తవంలో సంచరించిన మహాకవి. అయితే ఆయన కవిత్వంలో భావుకతకు కొదువలేదు. ఆయన ప్రతి పదం అనుభూతి వ్యక్తంగా, ఆలోచనా ప్రేరకంగా, మనోహరంగా ఉంటుంది.

జాషువా కవిగా పుట్టే నాటికి దేశవ్యాప్తంగా జాతీయోద్యమ ప్రభావం విశేషంగా పడింది. అంతకుముందే సంఘసంస్కరణ, సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాలు నడిచాయి. కవిత్వోద్యమాలు, భాషోద్యమాలు నడుస్తున్నాయి. కవిత్వంపై వివిధ 'ఇజం'ల ప్రభావం మొదలైంది. గాంధేయ వాద ప్రభావం దేశాన్ని ఒక ఊపు ఊపుతున్నది. స్వభావంలో నవ్య కవిత్వం, స్వరూపంలో వచన కవిత్వం పరుగులు పెడుతున్నాయి. విశ్వనాథ సత్యనారాయణ 'వేయిపడగలు' ప్రకటించి సనాతన ధర్మాన్ని కాపాడడం కోసం 'చెలియలికట్ట' వేయడానికి ప్రయత్నిస్తున్నాడు. నండూరి ఎంకి ప్రేమలో తరిస్తుంటే, అప్పుడప్పుడే కృష్ణశాస్త్రి ప్రకృతి ఒడిలో పరవశిస్తున్నాడు. కానీ, జాషువా మాత్రం కాల్చే ఆకలి, కూల్చే వేదన, అవమానాలు, అపహాస్యాలతో పోరాడుతూ సంప్రదాయవాదులు నిందించిన 'మైల కవిత్వం'తో, 'పంచమ స్వరం'తోనే ఆంధ్రదేశాన్ని మైమరపించాడు. ఇటువంటి నేపథ్యంలో జాషువా పద్య కవిత్వానికే పట్టం కట్టినప్పటికీ ఆయన స్వభావంలో పరిపూర్ణంగా ఆధునికుడు.

తనను, తన కవిత్వాన్ని అవమానించాలని చూసిన వారికి "గవ్వకు సాటిరాని పలుగాకుల మూకలసూయ చేత నన్నెవ్విధ దూలినన్ నను వరించిన శారద లేచిపోవునే" అంటూ ఆత్మాభిమానంతో జవాబివ్వడం జాషువా వంటి కొందరికే సాధ్యమౌతుందేమో.

"నా కత్తి కవిత, నా కత్తికి సంగంపై ద్వేషం లేదు. దాని విధానంపైన ద్వేషం" అని, మత పిచ్చి గాని, వర్గోన్నతి గాని, స్వార్థచింతన గాని నా కృతుల్లో కనబడదని జాషువా స్పష్టంగా చెప్పుకున్నాడు. 'ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయించుగాని దు:ఖితమతులైన పేదల ఫకీరుల శూన్యములైన పాత్రలన్ మెతుకు విదల్పదీ భరత మేదిని', అంటూ కుండ బద్దలుకొట్టి చెప్పాడు. ముప్పది మూడు కోట్ల దేవత లెగబడ్డ దేశంలో భాగ్య విహీనుల ఆకలి ఎలా తీరుతుందని? ప్రశ్నించాడు.

విశాల దృక్పథం, ప్రశ్నించే తత్వం, సమానత్వ సాధన కోసం పరితపించడం, అవమానాలను సహించలేని ఆత్మాభిమానం వంటి అనేక లక్షణాలు జాషువాను విలక్షణమైన వ్యక్తిగా నిలబెడుతున్నాయి.

1919లో 'రుక్మిణీ కళ్యాణం'తో కవిత్వం రాయడం ప్రారంభించినప్పటికీ గిజిగాడు, సాలీడు, భారత వీరుడు, భాష్ప సందేశము, శిల్పి, పశ్చాత్తాపము, పంచముడు, ధన్యజీవి, ఆవేదన, ప్రశ్న, నేను వంటి చాలా ఖండకావ్యాల్లో జాషువా నిరసన స్వరం మనకు వినిపిస్తుంది. అంతేకాదు, ఆయన కవిత్వంలో కుల వ్యవస్థపై ధిక్కారస్వరం అంతర్వాహినిగా ఉంటూనే ఉంటుంది.

1932లో ఆయన రాసిన ఫిరదౌసి, ముంతాజ్ మహల్ కావ్యాలు జాషువాను కవిగా మహోన్నత స్థానానికి చేర్చాయి. జాషువా కవితా స్వరూపాన్ని పరిపూర్ణంగా ఆవిష్కరించిన కావ్యం గబ్బిలం. ఈ కావ్యంలోని క్షుధానల మూర్తియైన కథానాయకుడు సాక్షాత్తు జాషువాకు ప్రతినిధి. 'నాదు కన్నీటి కథ సమన్వయము సేయ నార్ద్ర హృదయంబు గూడ కొంతవసరంబు' అని చెప్పుకున్నది తన గురించే.

జాషువా, సందేశాన్ని శివునికి వినిపించడానికి గబ్బిలాన్ని ఎంచుకోవడంలోనే అంతవరకు ఉన్న అనవసరపు సాంప్రదాయాల్ని ఉద్దేశ్యపూర్వకంగానే అతిక్రమించడం కనిపిస్తుంది. ఇందులోని కథానాయకుడు భరత వీరుని పాదాలు కందిపోకుండా చెప్పులు కుట్టి జీవనం సాగించే గొప్ప సేవకుడు. ఆయన గాలి సోకితేనే నాలుగు పడగల హైందవ నాగరాజు కోపంతో బుసలు కొడుతూ ఉంటాడు. కులము లేని నేను కొడుకుల్ని కని, వాళ్లను కూడా ఈ దురవస్థల పాలు చేయడం ఇష్టం లేక బ్రహ్మచర్య దీక్షలో ఉన్న వాడు. ఈ విధంగా ప్రతి మాటలోనూ జాషువా కులవివక్షను కుళ్ళబొడిచే ప్రయత్నం తన జీవన పర్యంతం చేశాడు.

జాషువా కవిత్వంలో దురాచార ఖండనతో పాటు దేశభక్తి ప్రబోధం కూడా మెండుగా కనిపిస్తుంది. అంతేకాకుండా ఆయన కవిత్వంలోని ఆర్ద్రత కరుణరస సంపూర్ణమై కన్నులు చెమ్మగిల్ల చేస్తుంది. ముంతాజ్ మహల్ మరణం తర్వాత షాజహాన్ చక్రవర్తి మనోవేదనను "నాదు నేత్ర యుగళి నాట్యమాడెడు నిన్ను నెట్లు దొంగిలించె నీశ్వరుండు" అంటూ, "ఈవు వసించు చోటు, వసియింతును నేనును, దాచి యుంపుమో దేవి! యొకింత నేల" అంటూ చిత్రించిన తీరు పాఠకుల మనస్సుల్ని కదిలిస్తుంది. దాంపత్య జీవనంలోని ప్రేమను, అనుబంధంలోని గాఢతను ఆవిష్కరిస్తుంది.

జాషువాకు మధుర శ్రీనాథ అన్న బిరుదు నిజంగా సార్థకమైంది. పద్య నిర్మాణ చాతుర్యం, పద విన్యాస సామర్థ్యం కూడా జాషువాను మహాకవిగా నిలబెట్టడమే కాకుండా అలనాటి శ్రీనాథుని గుర్తుకు తెస్తాయి. జాషువా సీస పద్యం నడకలో గొప్ప సౌందర్యం ఉంటుంది. పద్యంలోని ఏ పాదానికి ఆ పాదం పూర్తి అర్థాన్ని ఆవిష్కరిస్తూ ఉంటుంది. పదాల పోహళింపు కూడా శ్రవణపేయంగా ఉంటుంది.

విశ్వ మానవ శ్రేయస్సును ఆకాంక్షించడం మహా కవులకు ఉండవలసిన లక్షణం. ఈ గుణం మెండుగా ఉన్న జాషువా తాను విశ్వ నరుడను అని చెప్పుకోవడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. కవి ప్రాశస్త్యాన్ని వర్ణిస్తూ జాషువా రాసిన పద్యం ఆయనకు నూటికి నూరుశాతం వర్తిసుంది. "రాజు మరణించె నొకతార రాలిపోయె, కవియు మరణించె నొకతార గగనమెక్కె రాజు జీవించు రాతి విగ్రహములందు, సుకవి జీవించె ప్రజల నాల్కల యందు".

గొప్ప విశ్వమానవ దృష్టితో సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన జాషువాను తెలుగు కవితా వినీలాకాశంలో మరొక ధ్రువతారగా చెప్పక తప్పదు.

- డాక్టర్ జి.శైలమ్మ

వేసవిలో 'హోయ్‌హోయ్'

వేమన 'విజ్ఞాన' కేంద్రంలో 'జాయ్‌జాయ్'


ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఒకప్పుడు వేసవి సెలవులు అంటే పిల్లలకు ఆనందంతో పాటు ఆటపాటలతో ఆహ్లాదాన్ని, ఆలోచన శక్తిని, దేహదారుఢ్యాన్ని అందించేది. కానీ ఇప్పుడు సెలవులు అంటే కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్‌లతో కాలం గడపుతూ విద్యార్థులు మేథోశక్తిని కోల్పోతున్నారు. శారీరక శ్రమ లేకపోవడంతో అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఊబకాయాన్ని పెంచి పోషించుకుంటున్నారు. పోటీ ప్రపంచాన్ని అందుకునేందుకు అటు కార్పొరేట్ విద్యాసంస్థలతో సహా, ఇటు తల్లిదండ్రులు సైతం పిల్లలను ర్యాంకుల వేటలో పడేసి, చదువే జీవితం అంటూ విపరీతమైన ఒత్తిడిని పెంచుతున్నారు. దీని ద్వారా విలువలను, మానవీయతను కోల్పోతూ భావిబారత పౌరులైన పిల్లలు బట్టీ చదువులకు అలవాటు పడుతున్నారు. దీంతో విజ్ఞానానికి దూరమవుతుండడం శోచనీయం. పిల్లలను మనుషులుగా చూడకపోగా మార్కుల యంత్రాలుగా తయారు చేస్తుండడం బాధాకరం.

ఇలాంటి తరుణంలో వేసవి సెలవుల్లో సైతం ఏదో ఒక కోర్సుకు శిక్షణ పేరుతో సెలవులను సైతం బట్టీ చదువుల కొనసాగింపుగా, పిల్లలను విద్యాయంత్రాలుగా మార్చేస్తున్న వైనం. ఈ నేపథ్యంలో వేమన విజ్ఞాన కేంద్రం విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నడుం బిగించింది. చదువుతో పాటు సంస్కారం నేర్పిద్దాం. అవకాశం ఉన్న అన్ని కళల్లో ప్రవేశాన్ని కల్పిద్దాం. ఈ వేసవి సెలవులను ఇ ందుకు ఉపయోగించు కుందాం అని చెబుతూ, వేసవి సెలవుల్లో కొద్ది సేపు 'ఆట–పాట – మాట' నేర్చుకుందాం రండి అంటూ పిలుపునిచ్చి, పిల్లలకు వినోదాన్ని పంచుతూనే విజ్ఞానాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. తిరుపతి యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో పిల్లలకు 20 మంది వివిధ రంగాల్లోని నిపుణుల చేత చెస్, పాటలు, డ్యాన్సులు, డ్రాయింగ్, పెయింటింగ్, స్పోకన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్, తెలుగు తప్పులు లేకుండా రాయడం, దేశభక్తి గీతాలు, చేతివ్రాత మెలుకువలు, కథలు చెప్పడం, మ్యాజిక్, మ్యాథ్స్‌లో మెలుకువలు, శాస్త్రీయనృత్య శిక్షణ, మ్యూజిక్, ఫన్ విత మ్యాథ్స్ బయోడైవర్సిటీ, కంప్యూటర్ శిక్షణ, కర్రసాము వంటి అనేక అంశాలపై నిపుణుల చేత శిక్షణ అందిస్తోంది. యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో వేసవి ఉక్కపోతను దృష్టిలో ఉంచుకుని సెంట్రల్ ఏసి గదుల్లో శిక్షణను ఇస్తోంది. ఏప్రిల్ 28వ తేది నుంచి జూన్ రెండో తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు, పలు రంగాల్లో తర్ఫీదు ఇస్తోంది. క్లాసికల్ డ్యాన్స్ శిక్షణ 6 నెలల పాటు వారానికి మూడు రోజులు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు ఇవ్వనున్నారు. దీనికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పైగా శిక్షణ ప్రారంభించిన తక్కువ కాలంలోనే పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకునే మార్పు స్పష్టంగా కన్పించడంతో పాటు విలువలు పెంపొందించుకోవడంతో తల్లిదండ్రుల ముఖాల్లో సైతం సంతోషం వెల్లివిరుస్తుంది. వేసవిలో కూడా విద్యార్థులు శిక్షణ తీసుకునేందుకు ఎంతో ఆశక్తి చూపుతూ, ఆఫ్ డే కాదు, ఫుల్‌డే శిక్షణఇివ్వండి అంటూ నిర్వాహకులను కోరుతుండడం గమనార్హం. వేసవి సెలవుల్లో తమలో దాగిని సృజన్మాతకతకు పదునుపెట్టి, తమ సామర్థ్యాన్ని చాటుకున్న విద్యార్థులు, వారికి మంచి వాతావరణంలో శిక్షణ ఇచ్చిన నిపుణులు అభిప్రాయాలు వారి మాటల్లోనే.....



సైన్స్‌పై అవగాహన పెంచేలా కృషి



విద్యార్థుల్లో సైన్స్‌పై అవగాహన పెంచేలా కృషి చేస్తున్నాం. మ్యాజిక్ ద్వారా సైన్స్‌లోని శాస్త్రీయతను తెలియజేస్తున్నాం. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు తరచూ శిక్షణ ఇచ్చేవాడిని. ఇప్పుడు అర్బన్ కేంద్రంలోనూ శిక్షణ ఇస్తున్నా. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల కంటే అర్బన్ ప్రాంతంలోని విద్యార్థుల్లో కాస్త అవగహన మెండుగా ఉంది. కంప్యూటర్, సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, టీవిల ద్వారా సైన్స్ పట్ల కాస్త అవగాహన ఉండడంతో తాను బోధించే దాన్ని త్వరగా అవగాహన చేసుకుంటున్నారు. సైన్స్‌లోని అంశాలపై శిక్షణతో పాటు ప్రయోగాలు చేయిస్తుండడంతో వాటిపై పిల్లలకు బాగా అవగాహన అవుతోంది. ప్రస్తుతం విద్యావ్యవస్థలో సైన్స్ ప్రయోగాలు మరుగునపడుతున్నాయి. విద్యార్థులను ర్యాంకుల మోజులో పడేస్తున్నారు. ఇది సరైనది కాదు. పిల్లల్లోని సృజనాత్మకతకు పదును పెట్టాలి. సైన్స్‌ను సైన్స్‌గానే అర్థం చేసుకోవాలి.

- టెంకాయల దామోదరం, గౌరవాధ్యక్షులు, తిరుపతి బాలోత్సవం.

విద్యార్థులను యంత్రాల్లాకాకుండా విజ్ఞానవంతులుగా మలచాలని




వేసవి సెలవుల్లో పిల్లలకు స్కూల్స్ లేకపోవడంతో ఎక్కువుగా సెల్‌ఫోన్లకు బానిసవుతున్నారు. దీంతో ఎక్కువగా గదులకే పరిమితం అవుతూ పాజిటివ్ కంటే నెగిటివ్ అంశాల వైపే ఎక్కువుగా దృష్టి మల్లిస్తున్నారు. పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతూ జ్ఞానసంపదను వృద్ధి చేసేందుకు వేసవి సెలవుల్లో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. గణితం పట్ల ఎక్కువ మంది పిల్లలకు భయం. ఆ భయాన్ని పోగొట్టేందుకు అందులో మెళకువలు తెలియజేస్తున్నాం. చెస్, స్పోకన్ ఇంగ్లీష్, కర్రసాము వంటి వాటితో పాటు ఆనందాన్ని పంచే పాటలు, ఆటలు, మ్యాజిక్‌లలో శిక్షణ ఇవ్వడం ద్వారా పిల్లలకు విజ్ఞానాన్ని అందిస్తున్నాం. ప్రస్తుతం తమ వద్ద 250 మంది విద్యార్థుల వరకు శిక్షణ పొందుతున్నారు.

-నడ్డినారాయణ, అధ్యక్షులు, తిరుపతిబాలోత్సవం.


పిల్లల్లో స్పందన పెరుగుతోంది

ప్రస్తుతం ఇస్తున్న శిక్షణను ఒత్తిడితో కాకుండా వినోదాన్ని పంచుతూ విజ్ఞానాన్ని అందించడం వల్ల పిల్లల్లో మరింత ఆసక్తి పెరిగి, మంచి స్పందన వస్తోంది. పిల్లల రోజువారి వ్యవహరాల్లో చిన్న చిన్న మార్పులు చేసుకునేలా చేస్తున్నాం. సెలవుల్లో 8 గంటలపైన నిద్రలేచేవారు. ఇప్పడు 5 నుంచి 6 గంటలకే నిద్రలేస్తున్నారు. నిద్రలేచిన తర్వాత వారి పనులు వారే చేసుకుంటూ తల్లిదండ్రుల పనుల్లో సైతం సాయం చేస్తున్నారు. ప్రేమ, ఆప్యాయతలను పెంపొందించుకుని, పెద్దల పట్ల, ఇంటికి వచ్చే అతిథుల పట్ల వ్యవహరించే తీరులో మార్పు తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను వారి తల్లిదండ్రులే నేరుగా వచ్చి చెప్పుతూ తమ శిక్షణ పట్ల ఆనందాన్ని వ్యక్తం చేయడం సంతోషంగా ఉంది.



-సుంకర రెడ్డప్ప, ప్రధాన కార్యదర్శి, తిరుపతి బాలోత్సవం.

మంచి హ్యాండ్‌రైటింగ్ నేర్చుకుంటున్నాను



వేసవి తరగతుల్లో నా చేతిరాతిను మార్చుకుని మంచి హ్యాండ్ రైటింగ్‌ను పెంపొందించుకుంటున్నాను. ఇక్కడ సార్లు ఇచ్చే ట్రైనింగ్ చాలా బాగుంది. ఇది నాకు ఎంతో ఉపయోగపడుతోంది.

కె.ధనూష్, 8వ తరగతి, తిరుపతి.

మంచి డ్యాన్సర్‌గా ఎదుగుతా



వేసవి శిక్షణలో డ్యాన్సుపై మంచి శిక్షణ ఇస్తున్నారు. చిన్నప్పటి నుంచి డ్యాన్స్ అంటే ఇష్టం. చిన్న చిన్న పాటలకు డ్యాన్సు వేసేదాన్ని, ఇక్కడికి వచ్చిన తర్వాత ఫోక్, క్లాసికల్ డ్యాన్సులు బాగా ప్రదర్శిస్తున్నాను.

-హర్షవర్ధన్, 8వ తరగతి. తిరుపతి.

చిత్రలేఖనంలో ప్రావీణ్యం



బొమ్మలు వేయాలంటే చాలా ఇష్టం. సమ్మర్ క్యాంప్‌లో మా మేడమ్‌లు ఇచ్చిన మెలకువళతో పెద్ద పెద్ద బొమ్మలను కూడా, అతి తక్కువ సమయంలోనే చాలా అందంగా వేసే ప్రావీణ్యం స్వంపాదించడం సంతోషంగా ఉంది.

-ఎం.విష్ణు, 7వ తరగతి, తిరుపతి.

వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలలో భాగంగా ...

పాటలు/ డ్యాన్స్ / నృత్యాలు:పోటీల్లో

1. పాడవోయి భారతీయుడా
2. ఏరువాక సాగాలో రన్నో చిన్నన్న
3. పాడుదమా స్వేచ్ఛా గీతం
4. దేశం మనదే
5. మేమే ఇండియన్స్
6. పుణ్యభూమి నాదేశం
7. హిందూ ముస్లిం క్రైస్తవులు ఎవరైతే నే మానవులే (ప్రజా నాట్య మండలి)
8. దేశమునుప్రేమించుమన్నా (దేశ భక్తి గీతం)
9. అమ్మ కొడుకులిద్దరూ అన్నదమ్ములే (ప్రజానాట్యమండలి)
10. ఆ చల్లని సముద్ర గర్భం (జనరల్ పాట)
11. నేడే ఈనాడే
12. ప్రపంచ కార్మిక దినోత్సవం (ప్రజా నాట్య మండలి)
13. శ్రమజీవే జగతికి మూలం (ప్రజానాట్య మండలి)
14. ఆకు పచ్చ చందామామ నువ్వేలే
15. టప టప టప చెమట బోట్లు తాళాలై పడుతుంటే
16. నా చెమట చుక్క ఎర్రాటి ఎండల్లో (ప్రజా నాట్య మండలి
17. నేలమ్మా నేలమ్మా నేలమ్మా వేలవేల వందనాలమ్మా
18. నా చిట్టి చేతులు..చక్కని రాతలు నేర్వలేదయ్యో

అదేవిధంగా అంగన్ వాడి,ఆశా, ఆటో, భవన నిర్మాణ కార్మికులు మొదలైన కార్మిక పాటలు పాడ వచ్చు.

మే 2 సాయింత్రం 4 గంటలకు పాటల పోటి వేమన విజ్ఞాన కేంద్రం తిరుపతిలో జరుగుతుంది.

మే 3 సాయింత్రం 4 గంటలకు నృత్యాల పోటీలు జరుగుతుంది.

మే 4 సాయంత్రం 4:00 గంటలకు(10 నిమిషాల) స్కిట్ (నాటిక) పోటీలు జరుగుతుంది.

గమనిక : పైన తెలిపిన పాటలు ,నృత్యాలు అలాంటి కాన్సెప్ట్ కూడుకున్న అంశాలతో ఉండాలి.

పాటల పోటీలో పాల్గొనే వారు 2 ఉదయం 10 గంటల లోపు

నృత్యాల/డాన్స్ పోటీలలో పాల్గొనేవారు 3 ఉదయం 10 గంటలలోపు

10 నిమిషాల స్కిట్ లో పాల్గొనే వారు 4ఉదయం 10 గంటలలోపు

ఈ క్రింది వాట్సాప్ నంబర్ లేదా వేమనవిజ్ఞానకేంద్రం కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరుతున్నాము.

కళాభినంధనలతో,
వేమన విజ్ఞాన కేంద్రం, తిరుపతి.
9494512930-
9398000686

చెస్‌లో రాణిస్తాను



సమ్మర్ క్యాంప్‌లో చెస్ గేమ్‌లో ఎలా ఎత్తులకు పై ఎత్తులు వేయాల్లో బాగా అర్థమయ్యేలా శిక్షణ ఇచ్చారు. ఇప్పడు చెస్ బాగా అడుతున్నాను. తప్పకుండా ఇందులో రాణిస్తాను.

-ధనుశ్రీ, 7వ తరగతి, తిరుపతి.

మ్యాజిక్ చేస్తాను



చిన్నప్పటి నుంచి సర్కస్, ఎగ్జిబిషన్, మ్యాజిక్ షోలకు వెళ్లేదాన్ని. వాటిని చూసేదాన్నే తప్పా, చేసేదాన్ని కాదు. ఇక్కడకి వచ్చిన తర్వాత మ్యాజిక్‌లో శిక్షణ ఇచ్చారు. సైన్స్ పట్ల అవగాహన పెంచారు. ఇప్పడు చిన్న చిన్న మ్యాజిక్‌లు చేస్తున్నాను.

-వి.భవిష్యకృష్ణ, 7వ తరగతి, తిరుపతి.

ఇంగ్లీష్ బాగా మాట్లాడుతున్నాను



సమ్మర్‌క్యాంప్‌లో స్పోకన్ ఇంగ్లీష్‌లో ట్రైనింగ్ తీసుకున్న తర్వాత ఇంగ్లీష్ బాగా మాట్లాడుతున్నాను. ఇంట్లో అమ్మనాన్నలు కూడా నాలో వచ్చిన మార్పు చూసి సంతోషిస్తున్నారు. ఈ ట్రైనింగ్ నాకు బాగా నచ్చింది.

–జ్యోషకృష్ణ, 10వ తరగతి, తిరుపతి.





ఏడాదికి 60 మందికి ఉపాధి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పేదరికం వెంటాడుతున్న వేళ ఊరు గాని ఊరొచ్చి వలస జీవులు పొట్ట పోసుకుంటున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఇటుక బట్టీల్లో శ్రమను ధారపోస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలంలోని పలు ఇటుక బట్టీలు వలస జీవులకు ఆశ్రయమిస్తున్నాయి. చేతినిండా పనితో పాటు కడుపునిండా కూడు పెడుతున్నాయి. ఈ కోవలోనే డిబీఆర్ బ్రిక్స్ అధినేత బాబురావు సైతం వలస జీవులను అక్కున చేర్చుకొని ఉపాధి కల్పిస్తున్నారు. వలస కూలీలది ఒరిస్సా రాష్ట్రమే అయినా తన సొంత మనుషుల్లా చూసుకుంటూ అన్నింటికీ చేదోడువాదోడై ఉంటున్నారు.

ఏడాదికి 60 మందికి ఉపాధి

బాబూరావు, డీబీఆర్ బ్రిక్స్ అధినేత



డి బీ ఆ ర్ బ్రిక్స్ తరపున ఏటా 60 మంది ఒరిస్సా వలస కార్మికులకు ఉపాధి కల్పించడం ఆనందంగా ఉంది. నాలుగు నెలల కాలానికి ఒక్కో వ్యక్తికి గరిష్టంగా రూ.50 వేలు చెల్లిస్తున్నాం. బట్టీల్లో వాటిల్లే నష్టాలను పక్కన పెట్టి ఒప్పందాన్ని నిలబెట్టుకుంటున్నాం. ఈ క్రమంలో బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటున్నాం. తమ వ్యాపారాభివద్ధికి వారి కష్టాన్ని ధారపోస్తున్న వలస కార్మికులకు మే డే శుభాకాంక్షలు.

దేశభక్తి

మాట్లాడకు
మౌనాన్నే ఆశ్రయించు.
కాదని గొంతు విప్పావో
ఊరికూరికే గాయపడిపోతాయి మనోభావాలు....
అరే పిచ్చోడా!
ఇప్పుడు నిజాలు ఎవడిక్కావాలి?
పచ్చి అబద్ధాలే
పరమప్రీతి కదా అందరికీ!
ప్రశ్నించకు మౌనాన్ని సాధన చేయి
కాదని నిలదీశావో
నువ్వో దేశద్రోహివి జాతికి శతవ్వి
అరే వెర్రోడా!
ఇప్పుడు పురోగమనం ఎవడిక్కావాలి?
తిరోగమనమే ఉన్నతాదర్శం కదా అందరికీ!
ఆలోచించకు
చైతన్యాన్ని సమాధి చేసేయ్
కాదని బుర్రకు పని కల్పించావో
నువ్వో తీవ్రవాదివి, శతదేశపు గూఢచారివి
అరే అమాయకుడా !
ఇప్పుడు భవిష్యత్తెవడికి కావాలి
మతప్రాయమైన గతమే
సంస్కృతి కదా అందరికీ !
నోరెత్తకు ప్రశ్నలు సంధించకు
ఆలోచనామతాలను వెదజల్లకు
అప్పుడు మాత్రమే
నువ్వో అపర దేశభక్తుడివి!

- రత్నాజేయ్

గృహమే కదా స్వర్గసీమ... కెకెఆర్ చిరునామా..!

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'గృహమే కదా స్వర్గసీమ' అన్నాడో మహాకవి. దానికి చిరునామాగా నిలుస్తోంది కెకెఆర్ ప్రాపర్టీస్ ప్రయివేట్ లిమిటెడ్. మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను నెరవేర్చేందుకు అన్ని రకాల సదుపాయాలతో, సరసమైన ధరలతో సొంతింటిని సాకారం చేసుకునేందుకు కెకెఆర్ ప్రాపర్టీస్ నిత్యం కృషి చేస్తుందని ఆ సంస్థ అధినేత ఎ.కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. తిరుపతి-కరకంబాడి రోడ్డులోని బొమ్మల క్వార్టర్స్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అల్కాక్రిట విల్లాస్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

ప్రజల ప్రతి ఆసక్తి, ప్రాధాన్యతను అందించడం, విశ్రాంతి కార్యకలాపాల హద్దులేని రాజ్యాన్ని ప్రదర్శించడం అవసరం. మా విల్లాస్‌లో ఈ సౌకర్యాలు మెండుగా ఉంటాయి. క్రీడా సౌకర్యాలతో చురుకైన జీవనశైలిని ఆలింగనం చేసుకోండి, ఆరుబయట వినోదం కోసం విశాలమైన పచ్చిక బయళ్ళు, చైతన్యం నింపే స్ట్రోల్స్‌ను ఆహ్వానించే సుందరమైన వాకింగ్ ట్రాక్‌లు. ఇండోర్ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం, టేబుల్ టెన్నిస్ నుండి బిలియర్డ్స్ వరకు వివిధ రకాల ఆటలలో మునిగి తేలడం, విశ్రాంతి ఆనందానికి అంతులేని అవకాశాలను అందించేలా కృషి చేస్తున్నాం. విశ్వాసం, అచంచలమైన నిబద్ధత. ఒక దశాబ్దం లోతైన డొమైన్ నైపుణ్యం, మీ జీవితానికి బలమైన పునాదిని నిర్మించడం తిరుపతి రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో విజనరీ అప్రోచ్ వారి నైపుణ్యం, ఉత్సాహం రెండింటినీ ప్రతిబింబించేలా తీర్చిదిద్దుతున్నాం. ప్రాపర్టీస్ నమ్మకం, కస్టమర్ సంతప్తి ఆధారంగా ఆశించదగిన ఖ్యాతిని పొందాయి. నమ్మశక్యం కాని నివాస స్థలాల నుండి కమర్షియల్ కాంప్లెక్స్‌ల వరకు, అసాధారణమైన నాణ్యతను అందించడానికి మా అంకితభావం అనేక మంది వినియోగదారుల విశ్వాసాన్ని పొందింది. ఇదే వినియోగదారుల సంఖ్యను పెంచుతోంది.



హోలిసిటీ, రిలాక్స్, సంతోషించు, విశ్రాంతి పొందండి, ప్రశాంతత, విశ్రాంతి సారాంశాన్ని వినియోగదారులు అనుభవించాలి. అద్భుతమైన ల్యాండ్‌స్కేపింగ్‌తో సజావుగా మిళితమై ఉన్న నిష్కళంకమైన ఆర్కిటెక్చర్ అద్భుతమైన ఫ్రంట్ వ్యూతో మంత్రముగ్ధులయ్యేలా సిద్ధం చేసుకోండి. గ్రాండ్ ఎంట్రన్స్ నుండి కళ్లకు విజువల్ ఫీస్ట్‌ను రూపొందించడం ద్వారా నిశితంగా రూపొందించబడిన ముఖభాగం వరకు, ప్రతి వివరాలు ఆనందాన్ని కలిగించడానికి, స్ఫూర్తినిచ్చేలా రూపొందించబడ్డాయి. సొంతింటి అభిరుచిగల ప్రతి ఒక్కరి అంచనాలకు తగ్గట్టుగా విల్లాస్‌లు నిర్మిస్తున్నాం. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. వివరాలకు 8019858577, 7331177877 ఫోన్ నెంబరును సంప్రదించాలి.

న్యూ విల్లాస్ ప్రత్యేకతలు...

- 24/7 సెక్యూరిటీ.
- గేటెడ్ కమ్యూనిటీ.
- 67 యూనిట్స్.
- 5 ఎకరాస్ 16 సెంట్స్.
- లగ్జరీ క్లబ్ హౌస్
- అవుట్ డోర్ అమేనిటీస్
- ఇండోర్ అమెనిటీస్
- లగ్జరీ స్విమ్మింగ్ పూల్
- ప్రీమియం స్పెసిఫికేషన్

ప్రాజెక్ట్ లక్షణాలు

- 100శాతం వాస్తు
- సురక్షిత గేటెడ్ కమ్యూనిటీ
- భూగర్భ విద్యుత్తు
- పవర్ బ్యాకప్ ప్రొవిజన్
- ఎలక్ట్రిసిటీ పోల్స్ డిజైనర్
- సిసి కెమెరా సర్వైలెన్స్ సిస్టమ్
- అధునాతన భద్రతా వ్యవస్థ
- ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ పాయింట్లు
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సోలార్ సెక్యూరిటీ సిస్టమ్
- రెయిన్వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్
- చెట్లతో కప్పబడిన అవెన్యూ ప్లాంటేషన్
- శుద్ధి చేసిన నీటి సరఫరా
- ప్రెజర్ పంపులు
- 24 గంటలు అంతరాయం లేని నీటి సరఫరా









విలువలతో కూడిన విద్యను అందించడమే...

చిన్మయ కర్తవ్యం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

భావిభారత పౌరులైన విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే చిన్మయ విద్యాలయం కర్తవ్యమని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ భూమా నీలిమా తెలిపారు. 150 బైపాస్‌రోడ్డు దామినేడు సమీపంలోని టోయోటా షోరూమ్ ఎదురుగా పన్నీరుకాల్వ వద్ద ఏర్పాటు చేసిన ఆ స్కూల్ ప్రాంగణంలో ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ తిరుపతి చిన్మయ విద్యాలయం, శ్రీవెంకటేశ్వరస్వామి పవిత్ర పాదాల వద్ద ఉంది. విద్య అనేది మన స్వంత అజ్ఞానం యొక్క ప్రగతిశీల ఆవిష్కరణ. 1953లో స్థాపించబడిన చిన్మయ మిషన్ భారతదేశం ఆధ్యాత్మిక కాన్వాస్‌పై మార్గదర్శక కాంతిగా ఉద్భవించింది. వేదాంత గురువు, స్వామి చిన్మయానంద పట్ల లోతైన భక్తి స్వరూపం. విద్య శక్తిని గుర్తించి, యువ మనస్సులను విలువలు, జ్ఞానం శ్రేష్ఠతతో పెంపొందించే పాఠశాలను ఊహించారు. అవిశ్రాంత ప్రయత్నాల ద్వారా చిన్మయ విద్యాలయాలు ఈరోజు సంపూర్ణ విద్యకు దీపస్తంభాలుగా నిలుస్తున్నాయి అన్నారు. 2011లో తిరుపతిలో స్థాపించబడిన చిన్మయ విద్యాలయం గత 14 సంవత్సరాలుగా చైతన్యవంతంగా అభివద్ధి చెందింది. ఎల్‌కెజి నుండి 12వ తరగతి వరకు, మా సంస్థ సిబిఎస్‌ఈ పాఠ్యాంశాలను సమర్థించింది, అదే సమయంలో విద్యార్థులు విద్యాపరంగా, అంతకు మించి రాణించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. స్థిరమైన బోర్డు పరీక్షలో విజయం సాధించడం, ఇంటర్-స్కూల్ పోటీల్లో పాల్గొనడం, బాలవిహార్ పోటీల్లో గెలుపొందడం మా విద్యార్థుల అంకితభావానికి నిదర్శనం. భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని, సాంకేతికతతో నడిచే విద్య-పరిచయం అత్యాధునిక కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, బాగా నిల్వ ఉన్న లైబ్రరీ, ఆధునిక స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను స్వీకరించాము.



విద్యాలయ అద్భుతమైన మూడు-అంతస్తుల భవనంగా ఉంది. విశాలమైన అభ్యాస స్థలాలు, సురక్షితమైన పర్యావరణం, స్వచ్ఛమైన తాగునీరు చక్కగా ఉంచబడిన భద్రతా చర్యలను అందిస్తుందన్నారు. దశాబ్దాలుగా వివేకం, క్రమశిక్షణ, ప్రేమతో యువకులను తీర్చిదిద్దుతున్న సంస్థ చిన్మయ విద్యాలయాన్ని నిర్వచించే గొప్ప విలువల గురించి మాట్లాడటం గర్వకారణం. చిన్మయ బ్యానర్‌లో ప్రీప్రైమరీ స్కూల్‌ను ప్రారంభించే దిశగా మనం ఒక అడుగు వేస్తున్నప్పుడు, ఈ సంస్థను ప్రత్యేకంగా, ప్రభావవంతంగా మార్చే మార్గదర్శక సూత్రాలను అర్థం చేసుకోవడం చాలా అవసరం. చిన్మయ విద్యాలయ హదయంలో విద్య కేవలం విద్యావేత్తలకు సంబంధించినది కాదు, పాత్ర-నిర్మాణానికి సంబంధించినది అనే నమ్మకం ఉంది. స్వామి చిన్మయానంద బోధనల నుండి ప్రేరణ పొందిన ఈ పాఠశాల చిన్న వయస్సు నుండి పిల్లలలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తుంది. ఇది వారు సమగ్రత, కరుణ, సమాజం పట్ల లోతైన బాధ్యతతో ఎదుగుతారని నిర్ధారిస్తుందన్నారు. విలువలతో కూడిన విద్యను అందపుచ్చుకుని, ఉన్నత శిక్షరాలకు ఎదిగి, దేశాబివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయి. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7995813624 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

గణితం అంటే భయం పోగొట్టే...

ఆర్కే అబాకస్



ప్రజాశక్తి - క్యాంపస్

సాధారణంగా విద్యార్థిని విద్యార్థులు గణితంలో మిరాకిల్ గా తీర్చిదిద్దేందుకు కొన్ని పద్ధతులు ఉన్నాయి. అవి ప్రాచీన పద్ధతులే అయినా ఇటీవల కాలంలోనే వీటికి ప్రాచుర్యం లభిస్తుంది. ఈ పద్ధతికి చెందిన డెమో క్లాసు ఇటీవల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహిస్తూ విద్యార్థులకు తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్నారు. తమ పాఠశాలకు విద్యార్థినీ విద్యార్థుల పేరెంట్స్ ఆశ్చర్యపోయేలా అక్కడ విద్యార్థులు పెద్దవాళ్లు సైతం చెప్పలేని ఎంతో క్లిష్టమైన లెక్కనైనా చిటికెలో ఇట్టే చెప్పేయడం చూసి వారు ముక్కున వేలేసుకుంటున్నారు. పోనీ అలా టక్కున లెక్కలు చెప్పే విద్యార్థులు ఏమైనా చాలా మేధావుల అంటే అది కుడా కాదు! వాళ్ళు కూడా సాధారణ విద్యార్థులే మరి వాళ్ళు అంతటి క్లిష్టమైన గణిత సమస్యలను అంత సులువుగా ఎలా సాల్వ్ చేయగలిగారు. వీటన్నిటికీ సమాధానం తెలుసుకోవాలంటే మన తిరుపతిలో డాక్టర్ ఆర్కే రెడ్డి మరియు ఆర్కే విమల వారి ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా కొన్ని వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ అసాధారణ విద్యార్థులను కూడా అద్భుతాలు సష్టించేలా తయారు చేసే విధంగా శిక్షణ ఇస్తున్న ఏకైక అబాకస్ విద్యా సంస్థ ఆర్కే అబాకస్.

అబాకస్ అంటే ఏంటి ?

అబాకస్ అనే లాటిన్ పదం గ్రీకు భాషల్లో అబాకస్ అంటే లెక్కించే పలక (కౌంటింగ్ టేబుల్). ప్రస్తుతం మనం వాడే కంప్యూటర్లు క్యాలిక్యులేటర్లు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలన్నీ దీని మూలసూత్రం ఆధారంగానే కనిపెట్టబడ్డాయని పూర్వీకులు గుర్తించి వాటి ఆధారంగానే చాంటింగ్ ఉద్భవించిందని తెలిపారు. మన దేవాలయాలలో పూజారులు సైతం పూసల లెక్కింపుతో దేవుని స్మరించుకుంటూ ఉండేవారని మహర్షులు, మునులు నుండే ప్రారంభమైనదని తెలుస్తోంది. మనకు క్రీస్తుపూర్వం రోజుల్లోనే ఈ విధానం అమల్లో ఉండేదని తెలుస్తుంది. అప్పట్లో గణిత సమస్యలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్రేమ్లో పూసలను ఉంచి, లేక్కించి, చిటికెలో పరిష్కరించేవారు అని సంస్థ డైరెక్టర్ విమల తెలిపారు. మెస్పెటోనియా, గ్రీకులు, చైనీయలు, రోమన్లు నాగరికతలో అబాకస్ విధానం అమలులో ఉండేదని చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది. క్రీస్తు శకం తర్వాత ఈ విధానాన్ని భారతీయులు ఉపయోగించినట్టు "అభిధర్మ కోశం"అనే గ్రంథంలో ఆధారాలు ఉన్నాయని చెప్పబడింది. గణిత మేధావులైన ఆర్యభట్ట, శ్రీనివాస రామానుజన్, శకుంతలదేవి లాంటివారు ఇలాంటి పద్ధతుల ద్వారానే సులువుగా పరిష్కరించే వారు . వేదగణితం,అబాకస్ గణిత అభ్యాసనానికి అత్యవసకం. గణితం అబాకస్ ప్రాచీన భారతావని ప్రపంచానికి అందించిన గణిత శాస్త్రాలన్నీ వేద గణితం అబాకస్ అనే గణాలను త్వరగా వేగంగా పరిష్కరించడానికి ఉపయోగించే 16 ప్రధానసూత్రాలు 13 ఉపసూత్రాలు సహాయపడుతున్నాయని, దీని ద్వారానే అంకగణితం, బీజగణితం జామితి, క్యాలిక్యులేస్, కోనిక్స్ అంశాలలోని సమస్యల పరిష్కారానికి త్వరగా, ఖచ్చితంగా నిర్వహించడానికి సహాయపడుతున్నాయి అన్నారు. 'అబాకస్ అనునది మానవ లెక్కింపు సాధనం' మానసిక గణిత నైపుణ్యాలను పెంపొందించడానికి, దూరదష్టిని జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి సహాయపడుతుందని శిక్షకుడు తెలిపారు.

వేసవికాలంలో సమయాన్ని వధా చేయకుండా పిల్లలు చక్కగా గణిత బోధనలను అవలంబించాలని సూచించారు. అబాకస్ మన పిల్లల పలక [illegible] ఎరుపు పసుపు [illegible] పూసలు ఉండేవి అని, ఈ పూసలే అబాకస్ కు ఆనవాలు అని పేర్కొంటున్నారు. ఈ విధానాలు ముందు నుంచి అవలంబించి ఉన్నారని తెలుస్తోంది ఈ అబాకస్ విధానాన్ని అవలంబించడం వల్ల మందమతులను సైతం లెక్కల్లో షార్ప్ చేయవచ్చు అంటున్నారు. తిరుపతిలో ఆర్. కె అబాకస్ ఎడ్యుకేషన్ నిర్వహకులు డాక్టర్ తాతిరెడ్డి రామకష్ణారెడ్డి తెలిపారు. సాధారణంగా ఎక్కువశాతం మంది అన్ని సబ్జెక్టులలో గణితశాస్త్రంలో మాత్రం వెనకంజలో ఉంటారని, గణిత శాస్త్రం అంటే వారిలో ఒక విధమైన పోబియాను మనం గుర్తించే ఉంటాము, ఈ సబ్జెక్టును సరైన పద్ధతులలో అభ్యసిస్తే దీనంత సులువైన విధానం మరొకటి లేదని, ఇకపై ఈ సబ్జెక్టులో నూరుకు నూరు మార్కుల సాధించవచ్చని తెలిపారు. భయపడకుండా ఉండేందుకు ఆవిర్భావించిన ప్రాచీన విధానమే ఈ అబాకస్ అంటున్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఆర్కే అబాకస్ లో చేర్పించి గణితంలో మంచి పరిజ్ఞానం సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

'సుమంత్ హోమ్స్'లో..సొంతింటి కల..



ప్రజాశక్తి-తిరుపతి సిటి

గృహమే కదా స్వర్గసీమ అన్నాడో మహాకవి. దానికి చిరునామాగా నిలుస్తోంది సుమంత్ హోమ్స్. మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను నెరవేర్చేందుకు అన్ని రకాల సదుపాయాలతో, సరసమైన ధరలతో సొంతింటిని సాకారం చేసుకునేందుకు సుమంత్ హోమ్స్ నిత్యం కృషి చేస్తుందని ఆ సంస్థ అధినేత కట్టా మనోహర్ తెలిపారు. తిరుపతి-రేణిగుంట రోడ్డులోని ఆటోనగర్ సమీపంలో, బ్యాంక్ ఆఫ్ బరోడాకు ఎదురుగా, నూతనంగా నిర్మిస్తున్న సిరినే విలాస్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ప్రజల ప్రతి ఆసక్తి, ప్రాధాన్యతను అందించడం, విశ్రాంతి కార్యకలాపాల హద్దులేని రాజ్యాన్ని ప్రదర్శించడం అవసరమన్నారు. తమ విల్లాస్‌లో ఈ సౌకర్యాలు మెండుగా ఉంటాయన్నారు. క్రీడా సౌకర్యాలతో చురుకైన జీవనశైలిని ఆలింగనం చేసుకోండి, ఆరుబయట వినోదం కోసం విశాలమైన పచ్చిక బయళ్ళు, చైతన్యం నింపే స్త్రోల్స్‌ను ఆహ్వానించే సుందరమైన వాకింగ్ ట్రాక్‌లు. ఇండోర్ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం, టేబుల్ టెన్నిస్ నుండి బిలియర్డ్స్ వరకు వివిధ రకాల ఆటలలో మునిగి తేలడం, విశ్రాంతి ఆనందానికి అంతులేని అవకాశాలను అందించేలా కృషి చేస్తున్నామన్నారు. విశ్వాసం, అచంచలమైన నిబద్ధత. ఒక దశాబ్దం లోతైన డొమైన్ నైపుణ్యం,మీ జీవితానికి బలమైన పునాదిని నిర్మించడం తిరుపతి రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో విజనరీ అప్రోచ్ వారి నైపుణ్యం, ఉత్సాహం రెండింటినీ ప్రతిబింబించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రాపర్టీస్ నమ్మకం, కస్టమర్ సంతప్తి ఆధారంగా ఆశించదగిన ఖ్యాతిని పొందాయి. నమ్మశక్యం కాని నివాస స్థలాల నుండి కమర్షియల్ కాంప్లెక్స్‌ల వరకు, అసాధారణమైన నాణ్యతను అందించడానికి తమ అంకితభావం అనేక మంది వినియోగదారుల విశ్వాసాన్ని పొందింది, ఇదే వినియోగదారుల సంఖ్యను పెంచుతోంది. హోలిసిటీ, రిలాక్స్, సంతోషించు, విశ్రాంతి పొందండి, ప్రశాంతత, విశ్రాంతి సారాంశాన్ని వినియోగదారులు అనుభవించాలని సూచించారు. అద్భుతమైన ల్యాండ్‌స్కేపింగ్‌తో సజావుగా మిళితమై ఉన్న నిష్కళంకమైన ఆర్కిటెక్చర్ అద్భుతమైన ఫ్రంట్ వ్యూతో మంత్రముగ్ధులయ్యేలా సిద్ధం చేసుకోండి. గ్రాండ్ ఎంట్రన్స్ నుండి కళ్లకు విజువల్ ఫీస్ట్‌ను రూపొందించడం ద్వారా నిశితంగా రూపొందించబడిన ముఖభాగం వరకు, ప్రతి వివరాలు ఆనందాన్ని కలిగించడానికి, స్ఫూర్తినిచ్చేలా రూపొందించబడ్డాయి. సొంతింటి అభిరుచిగల ప్రతి ఒక్కరి అంచనాలకు తగ్గట్టుగా విలాస్‌లు నిర్మిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 8220637727, 7680999899 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

న్యూ విలాస్ ప్రత్యేకతలు...

- 24/7 సెక్యూరిటీ.
- గేటెడ్ కమ్యూనిటీ.
- 90 ప్లాట్స్.
- లగ్జరీ క్లబ్ హౌస్
- అవుట్ డోర్ అమేనిటీస్
- ఇండోర్ అమెనిటీస్
- లగ్జరీ స్విమ్మింగ్ పూల్
- ప్రీమియం స్పెసిఫికేషన్
- సోలార్ పవర్‌తో కూడిన ఫెన్సింగ్
- చిన్నపిల్లలకు ప్రత్యేకంగా క్రీడా ప్రాంతం.
- వాకింగ్ ట్రాక్.
- ఆకర్షనీయమైన మొక్కలతో కూడిన బృందావనం.

ప్రాజెక్ట్ లక్షణాలు

- 100శాతం వాస్తు
- సురక్షిత గేటెడ్ కమ్యూనిటీ
- భూగర్భ విద్యుత్తు
- పవర్ బ్యాకప్ ప్రొవిజన్
- ఎలక్ట్రిసిటీ పోల్స్ డిజైనర్
- సిసి కెమెరా సర్వైలెన్స్ సిస్టమ్
- అధునాతన భద్రతా వ్యవస్థ
- ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ పాయింట్లు
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సోలార్ సెక్యూరిటీ సిస్టమ్
- రెయిన్వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్
- చెట్లతో కప్పబడిన అవెన్యూ ప్లాంటేషన్
- శుద్ధి చేసిన నీటి సరఫరా- ప్రెజర్ పంపులు
- 24 గంటలు అంతరాయం లేని నీటి సరఫరా



సమన్యాయం

పుట్టుకతోనే ఆడపిల్ల అంటూ
మొహం చిట్లింపుతోనే స్వాగతాలు
అవి నాతో పాటు పెరిగి
నా నేస్తాలు అయ్యాయి
అత్తింటికి కూడా
నిర్లక్ష్యపు చూపులు గుచ్చుతూనే
ఎన్ని చేసినా, ఎంత చేసినా
గుర్తింపులేని చాకిరి
నా కడుపున బిడ్డలు కూడా
అందుకు మినహాయింపు కాదు
కోడళ్లు, అల్లుళ్లు, మనవలతో
సహా ఎవరి మెప్పూ ప్రేమా పొందని
అసంపూర్ణ జీవితం!
ఇంట గెలిచి రచ్చ గెలవాలని
ఎందుకన్నారో బాగా అర్థమైంది.
సమానత్వం అంటే ఏమిటి?
ఇంటా బైటా కష్టపడ్డా ఇసుమంత
మెచ్చుకోలు రాని, చెప్పని
నా మనుషుల మధ్య
నాకు నేను పరాయిగా ..!
ఎప్పటికి వస్తుంది సమన్యాయం?
ఉనికే ప్రశ్నార్థకమైనప్పుడు
సమన్యాయం సాధ్యమా?
అందుకే ఈ మహిళా దినోత్సవాన
సమన్యాయానికై సమరం పూరిద్దాం.

- అద్దేపల్లి జ్యోతి